WWW.SIRANEWS.IN

# సిరా న్యూస్

అక్షరమే ఆయుధంగా... ప్రజా శ్రేయస్సే ఆశయంగా...

విలేకరులు కావలెను

సిరా న్యూస్ దిన పత్రికలో పనిచేయుటకు జిల్లా, నియోజకవర్గం, మండలాల వారిగా

విలేకరులు కావలెను

వాట్సప్ నెం. 8184888000

సిరా న్యూస్

సంపుటి: 16 | సంచిక:266 | శుక్రవారం, 4 అక్టోబరు 2024 | పేజీలు: 8 | వెల: 5.50

### మూసీ బాధితుల కోసం ఓ 500 కోట్లు ఇవ్వండి

# 1500 కోట్ల పార్టీ సొమ్ములో తీసి ఇవ్వవచ్చు కదా

**మూసీ అభివృద్దికి ప్రత్యామ్నాయం చూపితే సిద్ధమే**
**పదేళ్ల పాటు అప్పులు ..తిప్పలు తప్ప మరోటి లేదు**
**తప్పులు...అప్పులను సరిదిద్దుతూ పోతున్నాం**
**పదేళ్లపాటు కంటోన్మెంట్‌ను ఎందుకు పట్టించుకోలే**
**బిఆర్ఎస్ తీరుపై నిప్పులు చెరిగిన సిఎం రేవంత్**

హైదరాబాద్,అక్టోబర్ 3: హైదరాబాద్ నగరాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టులను తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కిరాయి మనుషులతో బీఆర్ఎస్ నేతలు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోందని చెప్పారు. పదేళ్లు బీఆర్ఎస్ నేతలు దోచుకున్న సొమ్ము వాళ్ల పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు మూలుగుతున్నాయని విమర్శించారు. అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పాలని అన్నారు. ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందని అన్నారు. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇకపోతే కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే.. వీటితో తెలంగాణ నిండా మునిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ తప్పులు... అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవారు కంటోన్మెంట్ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం అధికారంతో పాటు విచక్షణ కొల్పోయిందని ఎద్దేవా చేశారు.. పదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. అందుకే ప్రజలు కేసీఆర్ ఉద్యోగం ఊడగొట్టారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలు చేపట్టామని స్పష్టం చేశారు. మూసీ మురుగులో బతుకుతున్న పేదలకు ఇళ్లు, రూ.25వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం. బీఆర్ఎస్ నేతల ఫాంహౌస్‌లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అక్రమంగా నిర్మించిన ఫాంహౌస్‌లు కూల్చాలా వద్దా? మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయి. వాటిని కూలగొట్టాలా వద్దా..? ఫాంహౌస్‌లు కూలుతాయనే పేదలను అడ్డు పెట్టుకుంటున్నారు. నల్లచెరువులో, మూసీనది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా..? 20ఏళ్లు ప్రజల్లో తిరిగిన వాన్ని నాకు పేద ప్రజల కష్టాలు తెలియదా? మూసీని అడ్డుపెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు..? జవహర్ నగర్‌లో 1000 ఎకరాలు ఉంది... రండి పేదలకు పంచి ఇందిరమ్మ ఇళ్లు కట్టిద్దాం. ఇక్కడి ఎంపీ ఈటల రాజేందర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గర నుంచి ఏం తీసుకువస్తారో చెప్పాలి. సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ.. మూసీని అభివృద్ధి చేయొద్దా ఈటలా? కేటీఆర్, హరీష్‌రావులు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటల మాట్లాడుతున్నారు. పార్టీ మారినా ఈటలకు పాత వాసనలు పోలేదు. మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇళ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళ్దాం రండి... నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవు.. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రావాలి. నగరంలో చెరువులు, ఆక్రమణల లెక్క తీద్దాం రండి... వందలాది గొలుసుకట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే చెరువులు, నాళాలు మూసుకు పోయాయి.. ఇలాగే చూస్తే.. ఇంకొన్నాళ్లకు మూసీ కూడా మూసుకుపోతుంది.. రాజకీయాల్లో నాకు లోతు తెలియక కాదు.. భాగ్యనగరానికి మంచిభవిష్యత్‌ను అందించేందుకే మా చర్యలు.. పేదల దుఃఖం నాకు తెలుసు.. పేదవాడి కన్నీళ్లు చూడాలని మేం కోరుకోవడంలేదు. ప్రతీ పేదవాడికి ప్రత్యామ్నాయం చూపించడమే మా ప్రభుత్వ ఉద్దేశం.. చెరువులు, నాళాలు, మూసీ ఆక్రమణలు తొలగించాల్సిందే... పేదలకు ఎలా న్యాయం చేద్దామో మీరు చెప్పండి... మీ పదేళ్ల పాలన దోపిడీకే పనికి వస్తుందా...? పదేళ్లు పాలించామని, అనుభవం ఉందని చెబుతున్న వారు పేదలకు ఏం చేద్దామో చెప్పాలి. మొత్తం మంత్రివర్గాన్ని తీసుకువస్తా.. మోదీ వద్దకు తీసుకెళ్లి ఈటల రాజేందర్ రూ.25వేల కోట్లు నిధులు ఇప్పించగలరా... ఇళ్లు లేని




పేదలకు ఇళ్లు ఇవ్వడం నేరమా? విషాన్ని దిగమింగుతున్న నల్లగొండ ప్రజలను కాపాడాలని అనుకోవడం తప్పా. మీకు ఓటు వేయనందుకు నల్లగొండ ప్రజలను చంపేయాలని చూస్తారా? మీలాంటి వారి కోసం బుల్డోజర్లు అవసరం లేదు. రాజకీయాల కోసం మూసీ ప్రాజెక్టు చేపట్టలేదు.. హైదరాబాద్ భవిష్యత్ కోసమే మేం ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. సంచులు తీసుకున్నవారికే సంచుల గురించి తెలుస్తుంది.. ఇళ్లు తొలగిస్తే ఎవరైనా సంచులు ఇస్తారా? తిట్లు తప్ప. దోపిడీ సొమ్ముతో కేటీఆర్ అడ్డగోలు పనులు చేస్తే ప్రజలు క్షమించరని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

### కెటిఆర్‌ను వదలని కొండా సురేఖ

## కెసిఆర్ కనిపించకపోవడంలో కెటిఆర్ పాత్ర

**ఫామ్‌హౌజ్‌లో ఏమైనా చేశాడేమోనని అనుమానం**
**ప్రజలు పోలీస్ స్టేషన్ వెళ్లి కేసు పెట్టాలని సూచన**
**మరోమారు ఘాటు విమర్శలు చేసిన మంత్రి**

సిద్దిపేట,అక్టోబర్3: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్ పర్యటన సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని తమపై పిచ్చి రాతలు




రాయిస్తున్నారని మండిపడ్డారు. తొమ్మిది హామీలు అమలు చేస్తే పదో హామీ ఎందుకు ఇవ్వలేదని కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు. పదవీ కాంక్షతో కేసీఆర్‌ని కేటీఆరే ఏదో చేశారన్న ప్రచారం జరుగుతోంది. కేటీఆర్ సీఎం అనుకుని పిచ్చి నిర్ణయాలు తీసుకున్నారు. భారాస ఓడిపోవడానికి ప్రధాన కారణం ఆయనే. బడ్జెట్ రోజు అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్ మళ్లీ కనిపించలేదు. ఫామ్‌హౌస్‌లో ఏం చేస్తున్నారో తెలియదు. గజ్వేల్‌లో కేసీఆర్ కనిపించడంలేదని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం. పార్లమెంట్ ఎన్నికల్లో సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో భాజపా, భారాస మధ్య చీకటి ఒప్పందం జరిగింది

కవిత బెయిల్ కోసం ప్రధానితో మాట్లాడి ఒప్పందం చేసుకుని.. భారాస నుంచి భాజపాకు క్రాస్ ఓటింగ్ జరిగిందని కొండా సురేఖ ఆరోపించారు. కేటీఆర్‌కి పదవి కాంక్ష ఎక్కువ.. కేసీఆర్‌న్ని ఫామ్ హౌజ్ లోపల కేటీఆర్ గొంతు పిసికిండో ఎమోనన్న అనుమానం వస్తుందని తీన్మార్ మల్లన్న అంటున్నారు. మరీ తీన్మార్ మల్లన్న అనుమానం వ్యక్తం చేసినట్లు ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందో ఏమో కానీ.. గత కొన్ని రోజులుగా కేసీఆర్ మాత్రం కనిపించడం లేదని మంత్రి సురేఖ హాట్ కామెంట్స్ చేశారు. గజ్వేల్ నియోజవర్గం నుండి గెలిచిన వ్యక్తి సలహాలు ఇవ్వమంటే ఎక్కడున్నాడో తెలియదని.. మిమ్మల్ని గెలిపించిన గజ్వేల్ ప్రజలకు కష్టం వస్తే ఎవరికి చెప్పుకోవాలని కేసీఆర్‌ని నిలదీశారు. మా ఎమ్మెల్యే కనబడటం లేదని పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టమని కోరుతున్నానని గజ్వేల్ ప్రజలకు సూచించారు.

మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ ఎందుకు గెలువలేకపోయిందనే భావన నాలో ఉందన్నారు. బీజేపీకి బీఆరెస్ అమ్ముడు పోవడం వల్లనే కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు మెదక్‌లో ఓటమి పాలయ్యారని ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత జైల్ నుండి బయటికి రావడం కోసం చీకటి ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు.

మెదక్‌లో మేము గెలువకున్న సరే బీజేపీని గెలిపించాలనే విధంగా బీఆర్ఎస్ పని చేసిందని మండిపడ్డారు. ప్రజలకు సేవ చేయడానికి మేము ముందుకు పోతుంటే.. పనికి మాలిన సోషల్ మీడియాతో కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### దలాల్ స్ట్రీట్‌లో యుద్ధ భయాలు

## మార్కెట్‌ను కుదిపేసిన ఘర్షణ వాతావరణం

### ఆవిరైన దాదాపు రూ.11 లక్షల కోట్లు

ముంబయి,అక్టోబర్3(: దలాల్ స్ట్రీట్‌లో యుద్ధ భయాలు అలముకొన్నాయి. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ వాతావరణం మార్కెట్‌ను కుదిపేసింది. దీంతో సూచీలు కకావికలమయ్యాయి. దీనికి ఎఫ్అండ్ఓ ట్రేడింగ్‌పై సెబీ తీసుకున్న కఠిన నిర్ణయాలూ తోడయ్యాయి. ముఖ్యంగా రిలయన్స్,



హెచ్‌డీఎఫ్‌సీ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. దీంతో సెన్సెక్స్ 1750కి పైగా పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 25,250 స్థాయికి చేరింది. మదుపర్ల సంపద దాదాపు రూ.11 లక్షల కోట్లు ఆవిరైంది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.464.3 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఆరంభంలోనే సూచీలు భారీ నష్టాలు చవిచూశాయి. ఉదయం 83,002.09 వద్ద నష్టాల్లో ప్రారంభమైన (క్రితం ముగింపు 84,266) సెన్సెక్స్ రోజంతా పడుతూనే ఉంది. ఇంట్రాడేలో 82,434.02 వద్ద కనిష్టాన్ని తాకిన సూచీ చివరికి 1769.19 పాయింట్ల నష్టంతో 82,497.10 వద్ద ముగిసింది. నిఫ్టీ 546.80 పాయింట్ల నష్టంతో 25,250.10 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.97 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ (1.18 శాతం) మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టపోవడం గమనార్హం. ఎల్‌అండ్‌టీ, యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్, రిలయన్స్, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ మళ్లీ 75.27 డాలర్ల స్థాయికి చేరింది. బంగారం ఔన్సు 2665.10 డాలర్ల వద్ద కొనసాగుతోంది. పశ్చిమాసియాలోని ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ఎటువైపు దారితీస్తాయోనన్న ఆందోళనలు మదుపర్లలో నెలకొన్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న భయాల నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరగడం మరో కారణం. ఇన్నాళ్లు 70-71 డాలర్ల వద్ద కొనసాగిన బ్యారెల్ ముడి చమురు ధర 75 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఎఫ్ అండ్ ఓ ట్రేడింగ్‌కు సంబంధించి నిబంధనలను ఇటీవల సెబీ కఠినతరం చేయడం కూడా మార్కెట్ నష్టాలకు మరో కారణం. ఇటీవల చైనా ప్రభుత్వం ప్రకటించిన ఉద్దీపన చర్యలతో ఆ దేశానికి చెందిన స్టాక్స్ రాణిస్తున్నాయి. దీంతో భారత్ 0నుంచి పెట్టుబడులు తరలిపోతున్నా యన్న ఆందోళనలూ మరో కారణంగా భావిస్తున్నారు.

# జైళ్లలో కుల వివక్షపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పు

ఢిల్లీ: జైలు మాన్యువల్స్‌లో క్యాస్ట్ కాలమ్‌ను తొలగించాలని కేంద్రం, రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. చిన్న కులాల ఖైదీలతో మరుగుదొడ్లు కడిగించడం వంటి స్కావెంజింగ్ పనులు, అగ్ర కులాల వారికి వంట పనుల




కేటాయింపు వివక్షే అవుతుందని ధర్మాసనం స్పష్టం చేసింది. జైళ్లలో కుల ఆధారిత వివక్ష, విభజన ఉందని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై గురువారం విచారించిన కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి చర్యలు అంటరానితనం కిందకే వస్తాయని పేర్కొంది. కులం ఆధారంగా ఖైదీలను వేరుగా ఉంచడం మార్పు తీసుకురాదని, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించడం వలసవాద వ్యవస్థకు చిహ్నమని వెల్లడించింది.

'కొన్ని రాష్ట్రాల్లో కులం ఆధారంగా ఖైదీలకు పనులను అప్పగిస్తున్నారు. జైలులో గదుల కేటాయింపునకు సంబంధించిన నిబంధనలు సరికావు. షెడ్యూల్డ్ కులాల ఖైదీలకే క్లీనింగ్ పనులు అప్పగించడం విస్మయం కలిగిస్తోంది. కింది కులాల ఖైదీలకు మాత్రమే శుభ్రపరిచే పని, అగ్రవర్ణ ఖైదీలకు వంట పనులు ఇవ్వడం ఆర్టికల్ 15ను ఉల్లంఘించడమే. అభ్యంతరకరంగా ఉన్న నిబంధనలను అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మూడు నెలల్లో మార్చాలి. ఈ నిర్ణయం అమలుకు సంబంధించిన నివేదికను కూడా కోర్టులో సమర్పించాలి" అని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఖైదీలపై వివక్షకు కులం కారణం కారాదని, అలాంటి వాటిని అనుమతించేది లేదని తెలిపింది. పని విషయంలో అందరికీ సమాన హక్కు కల్పించాలని వివరించింది. ప్రమాదకరంగా ఉన్న మురుగునీటి ట్యాంకులను శుభ్రం చేసే పనులకు ఖైదీలను అనుమతించకూడదని సూచించింది. ఒక కులం వారినే స్వీపర్లుగా ఎంపిక చేయటం సమానత్వ హక్కుకు వ్యతిరేకమని వివరించింది.

## మూసీ మురికి అంతా వాళ్ల నోట్లోనే ఉంది.. ఇంకా శుద్ధి ఎందుకు: కేటీఆర్

హైదరాబాద్: మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ( మరోసారి మండిపడ్డారు. మూసీ మురికి అంతా వాళ్ల నోట్లోనే ఉంది. ఇంకా శుద్ధి ఎందుకు.. లక్షన్నర కోట్లు ఖర్చు ఎందుకు? అని ప్రశ్నించారు. మంత్రికి లీగల్ నోటీసులు పంపామని చెప్పారు. కాంగ్రెస్ అసహ్యకరమైన, విసుగు పుటించే రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. మంత్రిని, సీఎంని మానసిక ఆరోగ్య నిపుణుడి వద్దకు లేదా రీహాబిటేషన్ సెంటర్లకు ట్రీట్మెంట్‌కు



పంపించాలంటూ ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీని కేటీఆర్ కోరారు.

అంతకుముందు మూసీ కూల్చివేతల భయంతో గానద శ్రీకుమార్ అనే మేస్త్రీ గుండెపోటుతో మరణించడంపై కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి కట్టుకున్న ఇంటికి రూ.25 వేలు ఇస్తామని అధికారులు ప్రకటించడంపై ఫైరయ్యారు. గుండెలు ఆగిపోతున్నా, కుటుంబాలు విడిపోతున్నా సర్కార్ దాహం తగ్గడం లేదంటూ విమర్శించారు. కష్టపడి పస్తులుండి పైసా పైసా కూడేసి, బ్యాంకు నుంచి అప్పు తెచ్చి కట్టిన గుడును కూల్చుతారని భయంతో ప్రాణాలు పోతున్నాయని వాపోయారు. 16 కాదు 18 మంది అయినా సరే ఒకే ఇంట్లో ఉమ్మడిగా ఉన్న కుటుంబాలను రోడ్డుకు ఈడ్చి కుటుంబాల్లో చిచ్చులు పెట్టిన మూర్ఖుడు రేవంత్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

WWW.SIRANEWS.IN
# సిరా న్యూస్
అక్షరమే ఆయుధంగా.. ప్రజా శ్రేయస్సే ఆశయంగా...



# ఎడిటోరియల్

## మహానగరంలో మాయగాళ్లు !

అంతర్జాతీయ నగరంగా పేరుగాంచిన హైదరాబాద్ ప్రభ మసక బారుతోంది. ఉన్ననగరంలో కనీస వసతులు, మంచినీటి సమస్య తీరడం లేదు. హైదరాబాద్ నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామన్న పాలకుల హామీలు నెరవేరడంలేదు. ప్రధానంగా డ్రైనేజీ, ట్రాఫిక్ సమస్యలు ఎక్కడికక్కడే నిలదీస్తున్నాయి. నగరం చారిత్రకంగా ఎంతో భాసిల్లింది. ఇక్కడ తరతమ భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు జీవిస్తున్నారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. హైదరాబాద్‌కు ప్రపంచ వ్యాప్తంగానే ఓ బ్రాండ్ ఇమేజ్ ఉంది. హైదరాబాద్‌కు మరింత శోభ తెస్తామని, సమస్యలు లేకుండా చేస్తామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేపదే ప్రకటించినా అడుగు పడలేదు. ఇష్టం వచ్చినట్లుగా లేఔట్లు వేసి, చెరువులను కబ్జాచేసిన పాపానికి ఫలితం అనుబస్తున్నాం. గతంలోనే సిఎం కెసిఆర్ కఠిన నిర్ణయం మేరకు ఆక్రమణల తొలగించి,నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది వుంటే ప్రజలు జేజేలు పలికేవారు. ప్రజలు ట్రాఫిక్ కష్టాలు పడుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. నగరంలో అడ్డదిడ్డంగా కట్టడాలకు, ఆక్రమణలకు, నాలాలను ఆక్రమణలకు బాధ్యులైన గత అధికారులు, బిల్డర్లు, రియల్టర్లపై చర్యలు తీసుకుంటే కొంత భయం ఉండేది. ఇష్టారాజ్యంగా కట్టడాలు వెలిసినా పట్టించుకోలేదు. కెసిఆర్ పగ్గాలుచేపట్టిన తొలినాళ్లలో అయ్యప్ప సొసైటీలో కూల్చివేతలు, ఎన్ కన్వెన్షన్ ఆక్రమణలపై సిఎం కెసిఆర్ ఘాటుగా స్పందించి నగరాన్ని నవీకరిస్తామన్న హామీలు గుప్పించారు. కనీసం ట్రాఫిక్ క్రమబద్దీకరణ కూడా సక్రమంగా సాగలేదు. పదేళ్లలో నగరాభివృద్ధి విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి చిత్తశుద్దిని ప్రకటించలేదు. చెత్త ఎత్తిపోతలకు డబ్బులు పంచి అదే స్వచ్ఛభారత్ అన్న చందంగా ప్రచారం చేసుకుంది. మున్సిపల్ శాఖ మంత్రిగా కెటిఆర్ బాధ్యతలు నిర్వహించినా నగర సుందరీకరణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం దక్కలేదు. చల్తీకా నామ్ గాడీ అన్నచందంగా హైదరాబాద్ సమస్యలను మోస్తూ ముందుకు సాగుతున్నది. ఇక్కడి ప్రజలు కూడా కష్టాలకు అలవాటు పడ్డారు. జిహెచ్ఎంసిలో వందసీట్లు గెల్చుకున్నామని జబ్బలు చరిచిన బిఆర్ఎస్ పార్టీ వారు ఏం చేశారని వెనక్కి తిరిగి చూస్తే ఏమీ లేదని కళ్లకు కనిపిస్తుంది. కేవలం ఓట్లు..సీట్లు తప్ప నగర అభివృద్ధి ప్రణాళిక అన్నది లేకుండా పోయింది. అయితే రియల్టర్ల పాపానికి ప్రజలు బలవుతున్నారు. ఎప్పుడు వర్షాలు పడ్డా భారీ వర్షాల దెబ్బకుచెన్నై, ముంబయి, దిల్లీ వంటి మహా నగరాలు కుదేలయ్యాయని మాత్రమే విన్నాం. నాలుగేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు వర్ష నీటి ప్రవాహాలకు నాలాలెన్నో పొంగాయి. అవన్నీ అక్రమ నిర్మాణాల బారిన పడడంతో రాజధాని నీటమునగడానికి కారణభూతమైంది. అందుకే హైదరాబాద్‌లో గుర్తించిన అక్రమ కట్టడాలను కూల్చివేయడం, నాలాల ఆక్రమణలను తొలగించడం కోసం నాటి సిఎం కెసిఆర్ గతంలో ఆర్భాట ప్రకటనలు చేసినా... అవి అక్కడితోనే ఆగిపోయాయి. తీసుకున్న నిర్ణయాలు పక్కాగా అమలు కావడానికి చిత్తశుద్ధి ప్రకటించలేదు. హైదరాబాద్‌ను ఓ రకంగా గూండాలు ఆక్రమించుకుని తమ రియల్ వ్యాపారంతో సర్వనాశనం చేశారు. ఇక్కడి భూములను ఆక్రమించుకుని అడ్డదిడ్డంగా ఇళ్లు కట్టి సొమ్ము చేసుకున్నారు. హైటెక్ సిటీ ఎంత డొల్లగా నిర్మితమయ్యిందో డ్రైనేజీ వ్యవస్థను చూస్తే అర్థం అవుతుంది. రాజకీయ నాయకుల ఆక్రమణల వల్లనే ఇవాళ నగరం అస్తవ్యస్తంగా తయారయ్యింది. ఇంకా అక్రమ కట్టడాలు, చెరువుల ఆక్రమణలు కనిపిస్తున్నా కఠిన చర్యలకు ఉపక్రమించిన దాఖలాలు లేవు. అడపాదడపా కొన్నిచోట్ల ఆక్రమణ కూల్చివేత తప్ప చేసిందేమీ లేదు.

ఇంకా అక్కడక్కడా చెరువులను ఆక్రమిస్తూనే ఉన్నారు. గతంలో బండారి లే అవుట్‌లో వర్షాలకు ప్రజలు ఎంతగా ఇబ్బందులు పడ్డారో గమనించాం. తాజాగా మూసీ సుందరకీరణ కావచ్చు...ఆక్రమణల
కూల్చివేతలు కావచ్చు కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగానే వ్యవహరిస్తోంది. అయితే ఇది సామాన్యులకు పెద్ద
దెబ్బగా మారింది. ఏళ్ల నుంచి మూసీ పరివాహకంలో వీరంతా సెటిల్ అయ్యారు. మరోమారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలకు పూనుకుంటారని భావించినా చిత్తశుద్ధి కానరాలేదు. అంతెందుకు నటుడు నాగార్జు ఎన్ కన్వెన్షన్ విషయంలో ఏం జరిగింది.? ఎందుకు ఆ విషయాన్ని దాచేశారు. ఆక్రమణలను ఎందుకు తొలగించలేదు. ఈ ఒక్క విషయం చాలు.. నేతల కక్కుర్తి ఏరకంగా ఉందో చెప్పడానికి.. కఠినంగా వ్యవహరించి ఉంటే పాలకుల పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగేది. కిర్లోస్కర్ కమిటీ నివేదిక ప్రకారం 390 కి.మీ. నాలాలుంటే, మూసీకి దారితీసే 170 నాలాలపై నూరు శాతం అక్రమ నిర్మాణాలున్నాయని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా చెప్పారు. వాటన్నింటినీ తొలగిస్తామన్న కేసీఆర్, ఇక ముందూ అక్రమ నిర్మాణాల్ని ఉపేక్షించేది లేదన్నారు. కానీ తొమ్మిదనరేళ్లలో అలాంటి పని చేయలేక పోయారు. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ చేస్తానంటే విమర్శలకు దిగుతున్నారు. రాజధానిలో 165 చెరువులు అసలు కనిపించడమే లేదని రెవిన్యూ అధికారుల రికార్డులు చెబుతున్నాయి. అడ్డగోలుగా నిబంధనలు ఉల్లంఘించిన మహానగర పాలక సంస్థ అధికారులు బిల్డర్లతో లాలూచీపడి అక్రమ నిర్మాణాలకు కారణభూతులయ్యారు. అనుమతులు ఇచ్చిన అధికారుల్ని, సంపాదించిన బిల్డర్లను వదిలేసి, జీవితకాల కష్టార్జితాన్ని ధారపోసి ఇళ్లు కొనుక్కొన్న వారిని రోడ్డున పడేస్తున్నారు. ఇకపోతే మిషన్ కాకతీయ గురించి గొప్పులు చెప్పుకుంటున్న వారు నగరంలో,శివార్లలో కనీసం ఒక్క చెరువును అయినా ఎందుకు బాగు చేయలేదు. అక్రమ కట్టడాల తొలగింపులో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా రెండు పడక గదుల ఇళ్లను కట్టిస్తామన్న సర్కారు, ముందువారికి ఆవాసాలు చూపించాకే వాళ్లను ఖాళీ చేయించాలి. అసాధారణ వర్షాలు వచ్చినప్పుడు సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఎక్కడైతే నాలాలను అక్రమంగా ఆక్రమంచు కున్నారో అక్కడే నీట మునుగుతున్నాయి. హైదరాబాద్‌లో ఈ దుస్థితికి గత ప్రభుత్వాలే కారణం. దీనిని చక్కదిద్దేందుకు చిత్తశుద్దితో ముందుకు సాగాలి. నిర్వాసితులకు ముందుగా పక్కాగా ఇళ్లు, నష్టపరిహారం చెల్లించాలి. అప్పుడే కాంగ్రెస్ చిత్తశుద్దిని ప్రజలు నమ్ముతారు.

--------

### కూల్చివేతలకు అధికారులు తాత్కాలిక బ్రేక్

# ఇళ్ళు ఖాళీ చేయక పోవడంతో నిర్ణయం

హైదరాబాద్,అక్టోబర్ 3( మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా మూసీ పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుకు బ్రేక్ పడింది. శంకర్ నగర్, మూసానగర్‌లో స్థానికులు ఇళ్ళు ఖాళీ చేయక పోవడంతో అధికారులు కూల్చివేతలను నిలిపివేశారు. ఈ కూల్చివేతలకు రెవెన్యూ అధికారులు తాత్కాలిక బ్రేక్ ఇచ్చారు. ఓల్డ్ మలక్‌పేట్, శంకర్‌నగర్‌లో 450 ఇళ్లను అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు 140 ఇళ్లు కూల్చివేసి బాధితులను చంచల్‌గూడలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లకు తరలించారు.
ఖాళీ చేసిన ఇళ్లను ఇప్పటి వరకు అధికారులు కూల్చివేశారు. అయితే కొంతమంది బాధితులు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించినప్పటికీ ఖాళీ చేయని పరిస్థితి. హైదరాబాద్ శివారులో డబుల్ బెడ్‌రూంలు కేటాయించారని.. ఒక్కో ఇంట్లో 16 మంది ఉన్న వారికి డబుల్ బెడ్ రూంలు ఏం సరిపోతాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారంతా ఇళ్లు ఖాళీ చేయని నేపథ్యంలో అధికారులు కూల్చివేతలకు కాస్త బ్రేక్ ఇచ్చారు. అయితే బాధితులకు డబుల్ బెడ్ రూమ్‌తో పాటు 25 వేల సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తున్న విషయం తెలిసిందే. ఃూగా.. ఆపరేషన్ మూసీలో భాగంగా రెండు రోజుల క్రితమే
మూసీపరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేసే పనులను ప్రారంభించారు రెవెన్యూ అధికారులు. ఖీః- చీ అని రాసి, ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీ బందోబస్తు నడుమ ఇళ్లను కూల్చివేశారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది.అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. ఇందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్



బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై ఖీః-చీ (ఖీతిలIసశిIట ఇలీబిసIపI) అని రాశారు. అయితే పలు ప్రాంతాల్లో మార్క్ సర్వే చేసిన అధికారులు స్థానికులు అడ్డుకున్నారు. అధికారులపై తిరగబడ్డారు. దీంతో పలు ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణ నెలకొంది. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న ఇళ్లు, వాటి యాజమానుల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసితులు అడ్డుకున్నారు. చివరకు పోలీసు బందో బస్తు నడుమ మార్క సర్వేను అధికారులు కొనసాగించారు.

------

### చిత్రసీమలో చిచ్చు రేపిన కొండా సురేఖ వ్యాఖ్యలు

# పరిస్థితి విషమించకుండా రంగంలోకి దిగిన పిసిసి చీఫ్

## కొండా సురేఖతో క్షమాపణలె చెప్పించిన మహేశ్ కుమార్
## ఇంతటితో వివాదానికి తెరవేద్దామని ప్రకటన

హైదరాబాద్,అక్టోబర్ 3 తెలుగు పరిశ్రమలో పెను దుమారం రేపిన మంత్రి కొండా సురేఖ కామెంట్స్ చిచ్చు ఇంకా చల్లారలేదు. దీనిపై అమె ఒకడుగు వెక్కి తగ్గి వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నా సినిమా ఇండస్టీ నుంచి ఎదురుదాడి కొనసాగుతూనే ఉంది. ఫిల్మ్ ఛాంబర్ కూడా ప్రత్యేకంగా సమావేశమై దీనిపై చర్చించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. అయితే ఈ వివాదానికి ముగింపు పలకాలని కాంగ్రెస్ ప్రయత్నాలు ప్రారంభించింది. కొండాసురేఖ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నందున ఈ వివాదానికి పుల్‌స్టాప్ పెట్టాలని సినీ ప్రముఖులను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఇరు వైపుల కూడా మహిళలే ఉన్నందున అర్థం చేసుకొని శాంతించాలని కోరారు. తప్పును గ్రహించి కొండా సురేఖ వెనక్కి తగ్గారన్నారు. అందుకే వివాదాన్ని ముగిస్తే సమంజసంగా ఉంటుందన్నారు. అదే టైంలో కొండా సురేఖపై కేటీఆర్ చేసిన కామెంట్స్, ట్వీట్‌లను కూడా పరిశీలించాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు, మంత్రులు, కాంగ్రెస్ కార్యకర్తలకి కూడా మహేష్ కుమార్ గౌడ్ పలు సూచనలు చేశారు. వివాదాల జోలికి పోవద్దని సూచించారు. ఏదైనా విషయంపై మాట్లాడే టైంలో జాగ్రత్తగా ఉండాలని హితవుపలికారు. పదాలు వాడే క్రమంలో కంట్రోల్డ్‌గా ఉండాలన్నారు. కేటీఆర్‌పై తీవ్రంగా విమర్శలు చేసే క్రమంలో అక్కినేని ఫ్యామిలీ, సమంతపై కొండ సురేఖ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అయి-



తే ఇవి పెను దుమారానికి కారణమయ్యాయి. ఆమె మీద ఫైర్ అవుతూ తెలుగు ఇండస్ట్రీలోని పెద్దలంతా గళం విప్పారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు ఇలాంటి కామెంట్స్ చేయడం ఏంటని ప్రశ్నించారు. అటు అక్కినేని ఫ్యామిలీ కూడా తమను రాజకీయాల్లోకి లాగొద్దని అభ్యర్థించారు. సమంత కూడా ఘాటుగా స్పందించారు. వివాదం ముదురుతుందని గ్రహించిన తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. బుధవారం రాత్రి కొండా సురేఖతో మాట్లాడి వివాదానికి పుల్ స్టాప్ పెట్టే చర్యలు చేపట్టాలని సూచించారు. దీంతో వెంటే సమంతను ట్యాగ్ చేస్తూ కొండా సురేఖ ట్వీట్ చేశారు. తను తప్పుగా మాట్లాడినట్టు అనిపిస్తే తన కామెంట్స్‌ను వెనక్కి తీసుకుంటానంటూ చెప్పుకొచ్చారు.

### వివాదం ముదరడంతో వెనక్కి తగ్గిన కొండా సురేఖ

# వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడి

## బేషరతుగా క్షమాపణలు కోరుతూ ప్రకటన

వరంగల్,అక్టోబర్ 3: మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు వివాదాస్పదమవుతున్న వేళ.. ఆమె ఓ మెట్టు దిగొచ్చారు. అక్కినేని, సమంత కుటుంబానికి బాధించడం తన ఉద్దేశం కాదని ఆమె అన్నారు. ఈ మేరకు సమంత ఎక్స్ పోస్ట్‌కు మంత్రి సమాధానం ఇచ్చారు. సినీ రంగంలో సమంత ఎదిగిన తీరు తనకు ఆదర్శమన్నారు. 'మహిళా నాయకుల పట్ల ఓ నాయకుడి చిన్నచూపు ధోరణి ప్రశ్నించాలన్నదే నా ఉద్దేశం. మీ మనోభావాలు దెబ్బ తీయాలని కాదు. స్వశక్తితో మీరు ఎదిగిన తీరు నాకు ఆదర్శం. మీరు కానీ, మీ అభిమానులు కానీ మనస్తాపానికి గురైతే నా వ్యాఖ్యలను ఉప సంహరించుకుంటున్నా. క్షమించండి' అంటూ సమంతకు ఎక్స్‌లో రీపోస్ట్ చేశారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తనపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో భావోదే్వగానికి గురైనట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఆయనపై విమర్శలు చేసే క్రమంలో అనుకోకుండా ఓ కుటుంబాన్ని ప్రస్తావిం చినట్లు చెప్పారు. ఆమె మీడియాతో మాట్లాడారు. తనకు ఎవరిమీద వ్యక్తిగత ద్వేషం లేదన్నారు. ఆ కుటుంబ సభ్యులు పెట్టిన పోస్టు చూసి చాలా బాధపడినట్లు తెలిపారు. ఏ విషయంలో నేను బాధపడ్డానో.. ఆ విషయంలో మరొకరిని నొప్పించా నని తెలిసి వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకున్నాను. నేను పడిన బాధ వేరేవాళ్లు పడకూడదని ఈ నిర్ణయం తీసుకున్నాను. అప్పుడే దీనిపై స్పందిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశాను. కేటీఆర్ విషయంలో మాత్రం తగ్గేది లేదు.. ఆయన క్షమాపణ చెప్పాల్సిందే. ఆయనే చేసిందంతా చేసి నన్ను క్షమాపణ చెప్పమనడం.. దొంగే.. దొంగా దొంగా అన్నట్లుగా ఉంది. కేటీఆర్ లీగల్ నోటీసుపై న్యాయపరంగా ముందుకెళ్తాం అని కొండా సురేఖ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్‌ని ఉద్దేశిస్తూ అక్కినేని ఫ్యామిలీతో ముడిపెడితూ.. కొండా సురేఖ సమంత విడాకుల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కింగ్ నాగార్జున తీవ్రంగా ఖండిస్తూ.. అబద్దాలుగా కొట్టిపారేశారు. తాజాగా సమంత కూడా ఇన్‌స్టా వేదికగా మంత్రికి సమాధానమిచ్చింది. దీనికితోడు సినీ పరిశ్రమకు చెందిన వారంతా నిలదీయడంతో కొండా సురేఖ నాలుక కరచుకున్నారు. బేషరతుగా క్షమాపణలు వేడుకున్నారు.



--------------------

# వడ్డీల పేరుతో వేధిస్తే కఠిన చర్యలు

**ఏలూరు కాల్ మనీ ఘటనపై హోంమంత్రి స్పదన**

**అవసరమైతే క్రిమినల్ కేసులు తప్పవన్న అనిత**

అమరావతి,అక్టోబర్2 వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని ఏపీ హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె స్పందించారు. కిస్తీలకు ముందే వడ్డీ కోత, సమయం దాటితే డబుల్ కిస్తీ పేరుతో చేసే కాల్ మనీ వ్యవహారంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వడ్డీలు, అక్రమ వసూళ్లతో వేధిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివి జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

రోజూవారీ వడ్డీ పేరుతో సామాన్య ప్రజలను జలగల్లా పీల్చిపిప్పి చేసే వారిని సహించబోమన్నారు. వసూళ్ల పేరుతో అమాయకులను బలిచేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు. వడ్డీ వ్యాపారాలను సీరియస్‌గా తీసుకున్నామని మంత్రి అనిత తెలిపారు. వైకాపా నేత కాల్ మనీ దందాకు తాము బలయ్యామని ఇటీవల ఏలూరులో బాధితులు ఆరోపించారు. అప్పు ఇచ్చి దానికి ఇష్టమొచ్చినట్లు వడ్డీలు కట్టించుకునే వారని, సమయానికి కట్టకపోతే అసభ్యపదజాలంతో తిట్టేవారని వాపోయారు. భయపడి కట్టినా ఇంకా బకాయి ఉన్నారంటూ వేధించేవారని పేర్కొన్నారు. అప్పు ఇచ్చిన సమయంలో తీసుకున్న ప్రామిసరీ నోట్లతో ఇప్పుడు కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఏలూరు ఎస్పీతో మంత్రి అనిత ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

------

# ఎపిలో చెత్తపన్ను రద్దు

**సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటన**

**మచిలీపట్నంలో స్వచ్ఛతే సేవ కార్యక్రమం**

మచిలీపట్నం,అక్టోబర్2 ):రాష్ట్ర ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. నేటి నుంచి చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎక్కడా చెత్తపన్ను వసూలు చేయొద్దని అధికారులను ఆదేశించారు. గాంధీ జయంతి సందర్భంగా మచిలీపట్నంలో నిర్వహించిన స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతంతో ముందుకెళ్లారు. బానిసత్వం వద్దు.. స్వాతంత్ర్యమే ముద్దు అని నినదించారు. 2014 అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్‌కు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. దీనికి అందరం ఆయనకు అభినందనలు చెప్పాలి. నీతి ఆయోగ్‌లో స్వచ్ఛభారత్‌పై ఉపసంఘం ఏర్పాటు చేశారు. దీనికి నేను ఛైర్మన్‌గా ఉన్నాను. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను. 2లక్షలకు పైగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాం. ఏపీని ఓడీఎఫ్ రాష్ట్రంగా మార్చాం.రాష్ట్రంలో 2019లో వచ్చిన ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. రోడ్లపై 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. సంవత్సరం లోపు చెత్త మొత్తం శుభ్రం చేయించాలని పురపాలక మంత్రి నారాయణను ఆదేశించాం. స్వచ్ఛ ఆంధ్రప్రదేశే ధ్యేయంగా ముందుకెళ్లాలి. 2029 నాటికి ఈ లక్ష్యానికి చేరుకోవాలి. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సేవకులు కావాలి. భవిష్యత్తులో రోడ్లపై చెత్త ఉండకూడదు. ప్రజల ఆరోగ్యం బాగుందంటే దానికి కారణం స్వచ్ఛ సేవకులే. కొందరు స్వార్థపరులు ఆంధ్ర జాతీయ కళాశాలను కబ్జా చేశారు. ప్రభుత్వం దాన్ని స్వాధీనం చేసుకుంటుంది. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య పేరు మీద వైద్యకళాశాల ఏర్పాటు చేస్తాం అని చంద్రబాబు అన్నారు.

---------

# ఏపీలో సీడ్ పథకం అమలు : మంత్రి సవిత

విజయవాడ,అక్టోబర్3 కేంద్రప్రభుత్వం సహకారంతో ఏపీలో సీడ్ పథకం అమలు చేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈ1డబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖామంత్రి ఎస్ సవిత తెలిపారు. విజయవాడలో బీసీ సంక్షేమ శాఖలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలుపై నిర్వహించిన వర్క్ షాప్‌లో మంత్రి ఎస్ సవిత పాల్గొన్నారు. ఏపీలో ఇప్పటికే 6 జిల్లాలో సీడ్ పథకం అమలు... త్వరలో మిగిలిన 20 జిల్లాల్లో అమలు చేస్తున్నామని వివరించారు. సీడ్ పథకం కింద బీసీ- ఏలో ఉన్న సంచార జాతుల జీవన ప్రమాణాలు పెంచేలా నిర్ణయం తీసుకుంటున్నామని మంత్రి ఎస్ సవిత అన్నారు. 00 బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. బీసీ హాస్టళ్లను తరుచూ సందర్శించాలని జిల్లా అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. బీసీ హాస్టళ్లు , గురుకుల పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. బీసీ కులాల వృత్తుల్లో నైపుణ్యం పెంచి జీవనోపాధి పెంపొందించేలా ఆర్థిక చేయూత అందిస్తామని మంత్రి సవిత తెలిపారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని కాంపిటీటివ్ పరీక్షలకు శిక్షణ ఇస్తామని మంత్రి చెప్పారు. ఈ వర్క్ షాప్‌లో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, డైరెక్టర్ మల్లికార్జున, ఎన్ఎంఎంఎస్ఎంఈ డైరెక్టర్ జనరల్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# విభజనను మించిన నష్టం

జగన్ పాలనపై మంత్రి నిమ్మల ఆగ్రహం

అమరావతి,అక్టోబర్3(: మరుగునపడిన వ్యవస్థలను త్వరలోనే గాడిలో పెడతామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం 18వేల కోట్ల రూపాయల బకాయిలు ఒక్క జలవనరుల శాఖలోనే పెట్టిందని ఆరోపించారు. జగన్ ప్రభుత్వంలో ఏపీకి తీవ్ర నష్టం జరిగిందని ఆరోపణలు చేశారు. రాష్ట్ర విభజన వల్ల ఏపీకి జరిగిన నష్టం కంటే 2019-24మధ్య వైసీపీ ప్రభుత్వంలో ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు.

**తిరుమల శ్రీవారు అభిషేక ప్రియుడు**

# బ్రహ్మోత్సవాల్లో నిత్యం అభిషేకాలు, అలంకరణలు

## పూదండలతో అలంకరణల్లో శ్రీవారిది ప్రత్యేక స్థానం

తిరుమల,అక్టోబర్: తిరుమల శ్రీవారు అభిషేక ప్రియుడే కాదు అలంకార ప్రియుడు కూడా. బ్రహ్మోత్సవాల్లో నిత్యం అభిషేకాలు, నైవేద్యాలు, అలంకరణలు ప్రత్యేకతను కలిగి ఉంటాయి. కోట్లాది మంది భక్తుల ఇలవేల్పు శ్రీ వెంకటేశ్వరుని అలంకారం భక్తుల్ని మంత్ర ముగ్ధుల్ని చేస్తోంది. వజ్ర వైఢూర్యాలు బంగారు ఆభరణాలు ధరించి భక్తులకు దర్శనం ఇచ్చి అలంకార ప్రియుడి సేవలో అనునిత్యం తరిస్తున్న పూదండలది ప్రత్యేక స్థానం. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వస్వామి పుష్పాలంకార ప్రియుడుగా భక్తులను కనువిందు చేస్తాడు. శ్రీనివాసునికి చేసే అనేక సేవలలో పుష్పకైంకర్యం అత్యంత ప్రియమైనదిగా నిలిచింది. పవిత్రమైన కార్యమని తిరువాయ్

మొళి అనే ప్రాచీన తమిళ గ్రంథంలోనూ ఈ విషయం ఉంది. స్వామివారి ఆపాదమస్తకం వివిధ రకాల సుగంధ భరిత కుసుమాలతో అలంకరించే అర్చకులు ఎన్నో పుష్పహారాలను దేవదేవునికి సమర్పిస్తారు.





శ్రీనివాసునికి చేసే అనేక సేవలలో పుష్పకైంకర్యం అత్యంత ప్రియమైనదిగా నిలిచింది. పవిత్రమైన కార్యమని తిరువాయ్ మొళి అనే ప్రాచీన తమిళ గ్రంథంలోనూ ఈ విషయం ఉంది. స్వామివారి ఆపాదమస్తకం వివిధ రకాల సుగంధ భరిత కుసుమాలతో అలంకరించే అర్చకులు ఎన్నో పుష్పహారాలను దేవదేవునికి సమర్పిస్తారు. శ్రీనివాసునికి చేసే అనేక సేవలలో పుష్పకైంకర్యం అత్యంత ప్రియమైనదిగా నిలిచింది. పవిత్రమైన కార్యమని తిరువాయ్ మొళి అనే ప్రాచీన తమిళ గ్రంథంలోనూ ఈ విషయం ఉంది. స్వామివారి ఆపాదమస్తకం వివిధ రకాల సుగంధ భరిత కుసుమాలతో అలంకరించే అర్చకులు ఎన్నో



పుష్పహారాలను దేవదేవునికి సమర్పిస్తారు. కిరీటం మీద నుంచి రెండు భుజాలమీది వరకు అలంకరించే ఒకే ఒక దండను శిఖామణి. ఇది ఎనిమిది మూరల దండ. శ్రీవారి భుజాల నుండి ఇరువైపులా పాదాల వరకు వేలాడుతూ ఉండే సాల గ్రామాల మాలలకు ఆనుకొని వేలాడదీస్తూ అలంకరింపబడే పొడవైన పూలమాలలు. ఇవి రెండుమాలలు కాగా ఒక్కొక్కటి సుమారు 4 మూరలు ఉంటాయి. శ్రీవారి భుజాల నుండి ఇరువైపులా పాదాల వరకు వేలాడుతూ ఉండే సాల గ్రామాల మాలలకు ఆనుకొని వేలాడదీస్తూ అలంకరింపబడే పొడవైన పూలమాలలు. ఇవి రెండుమాలలు కాగా ఒక్కొక్కటి సుమారు 4 మూరలు ఉంటాయి. శ్రీవారి మెడలో రెండు పొరలుగా రెండు భజాలపై అలంకరింపబడే దండ కంఠసరి. ఇది ఒకటి మూడున్నర మూరలు ఉంటోంది. శ్రీవారి వక్షఃస్థలంలో ఉన్న శ్రీదేవి భూదేవీ లకు అలంకరించే రెండు పూలదండల్లో ఒక్కొక్కటి ఒకటిన్నర మూర ఉంటుంది. శ్రీవారి వక్షఃస్థలంలో ఉన్న శ్రీదేవి భూదేవీ లకు అలంకరించే రెండు పూలదండల్లో ఒక్కొక్కటి ఒకటిన్నర మూర ఉంటుంది. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బొడ్డున వున్న నందక ఖడ్గానికి అలంకరించే దండ ఇది. ఈ పూదండ రెండు మూరలుగా ఉంటుంది. రెండు మోచేతుల కింద, నడుము నుండి మోకాళ్ళపై హారాలుగా, మోకాళ్ళ నుండి పాదాల వరకు వ్రేలాడదీసే మూడు దండలే తావళములు. ఇందులో ఒకటి మూడు మూరలు, మరొకటి మూడున్నర మూరలు, ఇంకొకటి



నాలుగు మూరలు ఉంటుంది. శ్రీవారి పాదాలపై చుట్టూ అలంకరించే రెండు దండలే తిరువడి దండలు. ఒక్కొక్కటి ఒక్క మూర ఉండగా ప్రతి గురువారం జరిగే పూలంగి సేవ లో మాత్రమే స్వామివారి మూలమూర్తి కి ఆభరణాలన్నీ తీసివేసి ఈ మాలలతో పాటు నిలువెల్ల స్వామి వారిని విశేషంగా పూలమాలలతో అలంకరిస్తారు. ఇవిగాక శ్రీవారి ఆనంద నిలయంలోని వివిధ ఉత్సవమూర్తులకు కూడా ఎన్నో పూలమాలలు టిటిడి సిద్ధం చేస్తుండగా అర్చక స్వాములు అలంకరిస్తారు. ఉత్సవమూర్తులకు నిత్యమూ అలంకరించే పూలదండల్లో భోగ శ్రీనివాసమూర్తికి ఒక దండ, కొలువు శ్రీనివాసమూర్తికి ఒక దండ, శ్రీదేవి భూదేవి సహిత మలయ్యప్పస్వామికి మూడు దండలు అర్చకులు అలంకరిస్తారు. ఇక

బంగారువాకిలి ద్వారపాలకులకు రెండు దండలు, గురడాళ్వారుకు ఒక దండ. వరదరాజస్వామి మరొక దండ, వకుళమాలిక ఒక దండ, భగవద్రామానుజులుమూలమూర్తి, ఉత్సవమూర్తికి రెండు దండలు. యోగనరసింహస్వామికి ఒక దండ. విష్వక్సేనులవారికి ఒక దండ. పోటు తాయారుకు ఒక దండ, బేడి ఆంజనేయస్వామికి మరో పూల దండ, శ్రీ వరాహస్వామి ఆలయానికి మూడు దండలను టిటిడి సమకూర్చుతోంది. ఇక కోనేటిగట్టు ఆంజనేయస్వామికి ప్రతి ఆదివారం మాత్రమే పూల దండ అలంకరిస్తోంది టిటిడి. ఇంకా శ్రీవారి నిత్యకల్యాణోత్సవం, వసంతోత్సవం, ఊరేగింపులు, ఉత్సవాలకు గాను ప్రత్యేకంగా పూలమాలలు కూడ ఈ పూల అరలో కూర్చ



బదుతున్న అర్చకులు వెంకన్నను



అలంకార ప్రియుడిగా భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. మాలలకు గానూ తిరుమల క్షేత్రంలో తులసి, చామంతులు, గన్నేరులు, సన్న జాజులు, మొల్లలు, మొగిలి, కమలం, కలువ, రోజాలు, గులాబీలు, సంపెంగలు, సుగంధాలు, మామిడాకులు, తమలపాకులు, పచ్చి పసుపు చెట్లు, కనకాంబరం, మరువం, మాచీ పత్రం, దవనం, బిలువం ఇలా రంగురంగులతో సుగంధ పరిమళాలును వెదజల్లే ఎన్నో పుష్ప జాతులను, పత్రాలను శ్రీవారి పుష్ప కైంకర్యంలో వినియోగిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండు పూటలా శ్రీవారికి జరిగే పుష్ప కైంకర్యం తోమాల సేవకు గాను పుష్ప అర నుండి సిద్ధం చేయబడిన పూల మాలలను, జియ్యంగార్లు తలపై పెట్టుకొని బాజా భజంత్రీలతో ఛత్ర చామర మర్యాదలతో వేదమంత్రోచ్చారణలతో ఊరేగింపుగా బయలుదేరి ధ్వజస్థంభానికి ప్రదక్షిణంగా వచ్చి విమాన ప్రదక్షిణం చేస్తూ శ్రీవారి సన్నిధిలో సమర్పించడం జరుగుతుంది. ఇలా తిరుమల క్షేత్రంలో శ్రీవారికి నిత్యం సమర్పించే పూలదండలు వెదజల్లే సువాసనలు, అలంకరణలు భక్తుల్ని మైమరిపిస్తున్నాయి.

---------------

**కొండా సురేఖను బర్తరఫ్ చేయాలి**

# సిఎం రేవంత్ ఎందుకు స్పందించడం లేదు

## రాజకీయం కోసం సినిమావాళ్లను అవమానిస్తారా

## మండిపడ్డ బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్

హైదరాబాద్,అక్టోబర్3(): అక్కినేని నాగచైతన్య, సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆరే కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనాన్ని సృష్టిస్తోంది. ఈ వ్యాఖ్యలను ప్రతీఒక్కరూ ఖండిస్తున్నారు. సినీ ప్రముఖులు మంత్రి వ్యాఖ్యలను తప్పుబడుతున్నారు. తాజాగా మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ స్పందించారు. కొండా సురేఖను రాహుల్ గాంధీ మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కొండా సురేఖ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ..

కొండా సురేఖ మాటలు రాజకీయాలు అంటే అసహ్యం వేస్తోందన్నారు. కొండా సురేఖ రాజకీయం కోసం సినిమా పరిశ్రమ వాళ్ళను అవమానించారన్నారు. సినిమా పరిశ్రమలో ఉన్న వాళ్ళను తప్పుడు వ్యక్తులుగా మంత్రి చిత్రీకరించారన్నారు. మంత్రి పొంగులేటి కుమారుడి చేతి వాచ్ వ్యవహారంలో ఈడీ రైడ్స్ జరిగాయని బీఆర్ఎస్ నేత అన్నారు. పొంగులేటి ఇంట్లో 1600 కోట్లు దొరికినట్లు ప్రచారం జరిగిందని.. బంగారం పెద్ద మొత్తంలో దొరికినట్లు తెలిస్తుందన్నారు. పొంగులేటి నివాసంలో ఏం దొరికిందో ఈడీ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. లెక్కకు మించిన ఆదాయం దొరికితే ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. రైడ్స్ తర్వాత గౌతమ్ ఆదానీ, పొంగులేటి, సునీల్



కనుగోలు ఐటీసీ కోహినూర్‌లో భేటీ అయ్యారని తెలిపారు. గౌతమ్ ఆదానీని అడ్డం పెట్టుకుని ఈడీ కేసుల నుంచి పొంగులేటి బయటపడే ప్రయత్నం చేస్తున్నారా అని ప్రశ్నించారు. బీజేపీతో అంటకాగే వ్యాపారవేత్తతో కాంగ్రెస్ నేతలకు ఏం పని అని అడిగారు. ప్రభుత్వపరమైన మీటింగ్ అయితే హోటల్‌లో ఎందుకు కలిశారని నిలదీశారు.

హైడ్రా విషయంలో హైకోర్టు హెచ్చరించినా సీఎం రేవంత్ రెడ్డి ఆర్డినెన్స్ తెచ్చారన్నారు. బీజేపీ గవర్నర్ హైడ్రా ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపారని అన్నారు. కేటీఆర్‌ను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్, హరీష్ రావులపై దాడులు చేస్తామని మైనంపల్లి అంటున్నారన్నారు. మూసీ సుందరీకరణపై పాలసీ డాక్యుమెంట్ ఉందా అని ప్రశ్నించారు. మూసీ సుందరీకరణపై పరివాహక ఎమ్మెల్యేలతో మీటింగ్ ఎందుకు పెట్టలేదని అడిగారు. జీహెచ్ఎంసీకి సంభంధం లేకుండా రేవంత్ రెడ్డి హైడ్రాను పెట్టుకున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి నష్టం చేస్తున్నారంటూ దాసోజు శ్రవణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

**సింగిల్ బెంచ్ తీర్పు కొట్టివేత కుదరదన్న హైకోర్టు**
**24న వాదనలు వింటామని స్పష్టం చేసిన ధర్మాసనం**

హైదరాబాద్,అక్టోబర్ 3 ): తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు మరో కీలక పరిణామం జరిగింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలన్న అసెంబ్లీ సెక్రటరీ అభ్యర్థనను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించింది. స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ విషయంపై ఈనెల 24న వాదనలను వింటామని తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున విజయం సాధించి అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సహా పలువురు వేసిన పిటిషన్ హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. నెల రోజులు క్రితం సెప్టెంబర్ 9న విచారణ సందర్భంగా అసెంబ్లీ సెక్రటరీకి, స్పీకర్‌కు సూచనలు చేసింది. నెల రోజుల్లో నిర్ణయం తీసుకొని షెడ్యూల్‌ను బెంచ్ ముందు ఉంచాలని ఆదేశించింది. లేకుంటే సుమోటోగా



తామే ఓ నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసెంబ్లీ సెక్రటరీ హైకోర్టు డివిజన్ బెంచ్‌కు వెళ్లారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరారు. ఇప్పటికిప్పుడు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం కుదరని చెప్పేసింది. తదుపరి వాదనలు 24న వింటామని పేర్కొంది. హైకోర్టులో ఏప్రిల్‌లో పిటిషన్ వేసే నాటికి బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు పార్టీ మారారు. వాళ్లపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఆగస్టు 7న వాదనలు పూర్తి అయ్యాయి. తర్వాత తీర్పును హైకోర్టు సింగిల్ బెంచ్ రిజ్వర్ చేసింది. సెప్టెంబర్ 9న సోమవారం నాడు తీర్పు వెలువరించింది. ఏప్రిల్ తర్వాత మరికొందరు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలా వెళ్లి వచ్చిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పీఏసీ ఛైర్మన్‌గా కూడా చేయడం ఈ మధ్య కాలంలో పెను వివాదానికి కారణమైంది. ఆ టైంలో కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తీవ్ర వార్ నడిచింది. తాను ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటూ అరికెపూడి వాదిస్తుంటే...లేదు పార్టీ మారుతున్నట్టు కండువా కూడా మార్చుకున్నారని ఆరోపిస్తూ వస్తోంది బీఆర్ఎస్. ఈ వివాదాలు నడుస్తుండగానే అసెంబ్లీ సెక్రటీ అభ్యర్థను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించడంతో తర్వాత ఏం జరగనుందనే ఆసక్తి మొదలైంది.

-------

## కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు ఊరట

**ఐదురోజుల బెయిల్ మంజూరు చేసిన కోర్టు**

హైదరాబాద్,అక్టోబర్3: ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు రంగారెడ్డి కోర్టులో కాస్త ఊరట లభించింది. జానీ మాస్టర్‌కు కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కేవలం ఐదు రోజులు మాత్రమే బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. నేషనల్ అవార్డు తీసుకోవడం కోసం జానీ మాస్టర్‌కు ఈనెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రంగారెడ్డి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రస్తుతం చంచల్ గూడా జైలులో జానీ మాస్టర్ ఉన్నారు. బెయిల్ మంజూరు అయిన నేపథ్యంలో 6న జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది. కాగా.. అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న జానీ మాస్టర్‌ను గత నెలలో పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గోవాలో జానీ మాస్టర్‌ను రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోవా స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి పీటీ వారెంట్ తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లిలోని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరుపరిచారు. పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించి, ఇరువర్గా ల వాదనలూ విన్న న్యాయమూర్తి.. అక్టోబరు 3వ తేదీ వరకు (14 రోజుల) రిమాండ్ విధించారు. దీంతో ప్రస్తుతం చంచల్‌గూడ్ జైలులో ఉన్నారు. అలాగే జానీ మాస్టర్‌ను కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలవగా.. నాలుగు రోజుల పాటు కస్టడీ విధిస్తూ రంగారెడ్డి కోర్టు తీర్పునిచ్చింది. దీంతో జానీమాస్టర్‌ను నాలుగు రోజుల పాటు నార్సింగ్ పోలీసులు విచారించారు. పోలీసుల కస్టడీలో బాధితురాలే తనను వేధింపులకు గురిచేసిందంటూ జానీ మాస్టర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

అలాగే ఈ అంశానికి సంబంధించి జానీ మాస్టర్ భార్య సుమలత ఫిల్మ్ ఛాంబర్‌కు ఫిర్యాదు చేసింది. ఐదు సంవత్సరాలుగా నరకం అంటే ఏంటో తనకు చూపించిందని.. ఆత్మహత్యాయత్నం చేసుకునే వరకు తీసుకెళ్లిందని పేర్కొంది. తన భర్త జానీపై లేని పోనీ ఆరోపణలు చేసిన మహిళా కొరియోగ్రాఫర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు నేపథ్యంలో సుమలత నుంచి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వివరణ కోరింది. దీంతో వివరణ ఇచ్చేందుకు నిన్న (బుధవారం) ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ ముందు సుమలత హాజరయ్యారు. మహిళా కొరియోగ్రాఫర్‌కు సంబంధించిన అన్ని ఆధారాలను ఫిల్మ్ ఛాంబర్ కమిటీకి జానీ మాస్టర్ భార్య అందించారు. సుమలత దగ్గర నుంచి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ సభ్యులు వివరాలు సేకరించారు.

**పాలమూరు జిల్లాలో శరన్నవరాత్రివేడుకలు**

# జోగులాంబ ఆలయంలో ఉత్సవాలకు శ్రీకారం

## అమ్మవారి దర్శనం కోసం భారీగా తరలివచ్చిన భక్తులు

మహబూబ్‌నగర్,అక్టోబర్ 3: ఉమ్మడి పాలమూరు జిల్లాలో శరన్నవరాత్రివేడుకలు ప్రారంభం అయ్యాయి. ఆలయాల్లో శైవ సంప్రదాయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు, వైష్ణవ సంప్రదాయంలో శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఇదే మాసంలో నిర్వహిస్తారు. కొత్తగా పెళ్లయిన ఆడబిడ్డలు పుట్టింటికి చేరుకుంటారు. ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ పండగ నిర్వహిస్తారు. రకరకాల పిండివంటలు చేసుకుంటారు. ఊరూరా నెలకొల్పే దుర్గామాత విగ్రహాల వద్ద కోలాటాలు, బతుకమ్మ ఆటలతో సాంస్కృతిక శోభ ఉట్టిపడనుంది. పాండవులు జమ్మిచెట్టు మీద దాచిన ఆయుధాలను తీసుకుని యుద్ధం చేసి శత్రువులను ఓడించిన వృత్తాంతాన్ని గుర్తుచేసుకుంటూ దసరా రోజు సాయంత్రం వేళ ప్రజలు జమ్మిచెట్టుకు పూజలు చేస్తారు. అనంతరం శమీపత్రాలను తల్లిదండ్రులు, పెద్దలకు సమర్పించి వారి ఆశీర్వాదం తీసుకుంటారు. పలు చోట్ల రావణ దహనం కార్యక్రమం చేపడతారు.ఐదో శక్తిపీఠం అలంపూర్ జోగులాంబ అమ్మవారి దేవాలయం విద్యుత్తు దీపాల అలంకరణలో మిరుమిట్లు గొలుపుతోంది. రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠమైన అలంపూర్ శ్రీజోగులాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో దేవీ శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. భారీగా తరలివచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాలను విద్యుద్దీపాలతో అలంకరించటంతో ప్రత్యేక శోభ సంతరించుకుంది. నవరాత్రుల్లో అమ్మవారు శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంటాదేవి, కూష్మాండదేవి, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిదాత్రిగా ప్రత్యేక దర్శనమిస్తారు. రోజూ త్రిశతి, ఖడ్గమాల అర్చనలు నిర్వహిస్తారు. ప్రత్యేకంగా కుమారి, సువాసిని పూజ నిర్వహిస్తారు. సహస్ర నామార్చన, నవవర్ణ అర్చన, తర్వాత చండీహోమం ఉంటాయి. 9న ఉదయం 10 గంటలకు మూలానక్షత్ర శుభ సమయమున జోగులాంబ అమ్మవారు, బాల బ్రహ్మేశ్వరస్వామి వారి కల్యాణం, సాయంత్రం 4 గంటలకు సింహవాహన సేవ, 10న దుర్గాష్టమి సందర్భంగా ఉదయం 10 గంటలకు రథోత్సవం, 11న మహర్నవమి పురస్కరించుకుని కాళరాత్రి పూజ నిర్వహిస్తారు. 12న విజయదశమి రోజు ఉదయం 8 గంటలకు





మహాపూర్ణాహుతి, సాయంత్రం 4 గంటలకు శమీపూజ, 6.30 గంటలకు నదీహారతులు, జోగులాంబ అమ్మవారు, శ్రీబాలబ్రహ్మేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను హంసవాహనంలో ఆసీనులను చేసి తుంగభద్ర నదిలో తెప్పోత్సవాన్ని కనుల పండువగా నిర్వహిస్తారు.

గద్వాల సమీప జమ్మిచేడులో వెలసిన జములమ్మ ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ప్రతివారం మంగళ, శు క్రవారాల్లో 10వేల వరకు భక్తులు దర్శించుకుంటారు. కలశస్థాపనతో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభిస్తారు. రోజూ ఉదయం 8 గంటలకు విశేష ఫలపంచామృతాభిషేకం, అలంకరణ పూజలుంటాయి. తొమ్మిది రోజుల్లో మహాలక్ష్మీదేవి, గజలక్ష్మి, అన్నపూర్ణదేవి, శాకాంబరిదేవి, పార్వతి, ధనలక్ష్మి సరస్వతీమాత, దుర్గాదేవి, మహిషాసురమర్ధినిగా దర్శనమిస్తారు. చివరిరోజు జములమ్మ నిజరూపంలో దర్శనమిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు కోనేరులో తెప్పోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. ఈ వేడుకలో సుమారు 15 వేలమంది వరకు భక్తులు పాల్గొంటారని ఆలయం ఈవో పురేందర్ తెలిపారు.

మహబూబ్‌నగర్‌లోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహిస్తారు. దేవాలయాన్ని సుందరంగా అలంకరించారు. రోజూ తెల్లవారుజామున 4 గంటల నుంచి మూలవిరాట్టుకు

అభిషేకాలతో పూజలు ప్రారంభిస్తారు. అలంకరణ, కుంకుమార్చన మహానివేదన తర్వాత భక్తుల దర్శనాలు ప్రారంభమవుతాయి. అమ్మవారిని 3న బాలత్రిపుర సుందరి, 4న లక్ష్మీదేవి, 5న గాయత్రీదేవి, 6న వనదుర్గాదేవి, 7న అన్నపూర్ణాదేవి, 8న శాకాంబరిదేవి, 9న సరస్వతీ దేవిగా అలంకరిస్తారు. 10న కాళికాదేవిగా నిమ్మకాయలు, గుమ్మడికాయలతో అలంకరణ చేసి కుంభం పోస్తారు. 11న దుర్గాదేవి 12న

రేణుకాఎల్లమ్మగా అలంకరించి ఆలయ వద్ద ఉన్న జమ్మిచెట్టుకు పూజ చేస్తారు. స్థానిక అంబాభవానీ, కాళికాదేవి, మహబూబ్‌నగర్, జడ్చర్లలోని వాసవీమాత ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

నవాబుపేట మండలం కాకర్లపాడు పరిధి అటవీ ప్రాంతంలో వెలసిన ఫతేపూర్ మైసమ్మ దేవత భక్తుల ఇలవేల్పుగా పూజలందుకుంటున్నారు. ప్రతి ఆది, మంగళవారాల్లో వేలాది భక్తులు దర్శించుకుంటారు. శరన్నవరాత్రుల్లో కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి కూడా భక్తులు వస్తారని ఆలయ అధికారి మదనేశ్వర్‌రెడ్డి తెలిపారు. నవరాత్రులను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మొదటిరోజు గణపతిపూజ, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, చక్రపూజ కైంకర్యాలతో అమ్మవారిని పూజిస్తారు. నవరాత్రుల్లో మూలవిరాట్టుకు రోజుకో అలంకరణ చేసి ఆరాధించనున్నట్లు ప్రధాన అర్చకుడు శ్రీకాంత్‌శర్మ తెలిపారు. మన్యంకొండ శ్రీవేంకటేశ్వరస్వామి, చిన్నచింతకుంట మండలంలోని కురుమూర్తిస్వామి, బీచుపల్లి ఆంజనేయస్వామి, మద్దిమడుగులోని ఆంజనేయస్వామి, పాలెం, కోస్గిలోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో వైష్ణవ సంప్రదాయం ప్రకారం వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తారు.

**దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం**

# బాలాత్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ

## అమ్మవారి ఆలయాల్లో నవరాత్రి శోభ

విజయవాడ,అక్టోబర్ 3( : తెలుగు రాష్ట్రాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. ప్రధాన ఆలయాల్లో శరన్నవరాత్రి వేడుకలు సాగుతున్నాయి. ఈ నెల 3 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే ఉత్సవాల్లో అమ్మవారు రోజుకో రూపంలో దర్శనం ఇవ్వనున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో దేవీనవరాత్రి ఉత్సవాలు వైభవంగా



ప్రారంభమయ్యాయి. ఏపీలోని పలు అమ్మవారి ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాల సందడి నెలకొంది. తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఇప్పటికే శరన్నవరాత్రి ఉత్సవాలు మొదలయ్యాయి. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. వివిధ నైవేద్యాలను సమర్పించారు. భక్తులు కూడా తెల్లవారుజాము నుంచే ఆలయాలకు క్యూ కట్టారు. ఉత్సవాల్లో భాగంగా రోజుకొక రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తుంటారు అమ్మవారు. నేటి నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవగా.. చివరి రోజు దుర్గాష్టమితో శరన్నవరాత్రి ఉత్సవాలు ముగియనున్నాయి. ఈరోజు ఒక్కో ఆలయంలో ఒక్కో రూపంలో ఆ దుర్గమ్మ భక్తులకు దర్శనమిస్తారు. తొలిరోజు విజయవాడలో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారికి స్నాపనాభిషేకం అనంతరం 9 గంటలకు దర్శన భాగ్యం కల్పించారు. తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని చూసేందుకు తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే వినాయకుని గుడి వద్ద నుంచి క్యూ లైన్‌లో భక్తులు వేచి ఉన్నారు. శ్రీశైలం శ్రీ భ్రమరాంభికా మల్లికార్జున స్వామి దేవాలయంలో దసరా దేవిశరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా మొదలయ్యాయి. శ్రీస్వామి, అమ్మవారి యాగశాల ప్రవేశంతో ప్రత్యేక పూజలు చేసి దసరా ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు అర్చకులు. దసరా మహోత్సవాలను ఆలయ అర్చకులు, ఈవో పెద్దిరాజు దంపతులు ప్రారంభించారు. ఈరోజు సాయంత్రం శైలపుత్రిగా భ్రమరాంబికాదేవి భక్తులకు దర్శనమివనున్నారు. బృంగివాహనంపై కన్నులపండువగా శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవం జరుగనుంది. ఏలూరు జిల్లాలో ఈరోజు నుంచి ఈ నెల 12 వరకు ద్వారకాతిరుమల కుంకుళ్లమ్మ ఆలయంలో దసరా శర్నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ఉత్సవాలలో రోజుకోక అలంకరణలో భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కలుగనుంది. ఈరోజు శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు కుంకుళ్లమ్మ దర్శనమిస్తున్నారు. ఆ దేవదేవి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈరోజు శ్రీ సువర్ణ రజిత కవచ అలంకారణలో భక్తులకు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు దర్శనమిస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో కలకత్తా కాళీమాతగా కొలవబడుతున్న ఈడేపల్లిలోని శ్రీ శక్తి అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం శక్తి పటాల ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. కలకత్తాలో మాదిరి దసరా తొమ్మిది రోజులు ఇక్కడ కూడా శక్తి పటాలు కట్టడం అనవాయితీగా వస్తోంది. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేసింది. కాకినాడలోని అన్నవరం దేవస్థానంలో శరన్నవరాత్రులు వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవస్థానంలో వెలసిన వనదుర్గ, కనకదు-ర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మొదటి రోజు బాలా త్రిపుర సుందరి దేవి అవుతారంతో భక్తులకు అమ్మవార్లు దర్శనమిస్తున్నారు. ఉత్సవాల నేపథ్యంలో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. విజయవాడ, బాసర, శ్రీశైలం, జోగులాంబ, భద్రకాళి ఆలయాల్లో ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.

## రియల్ వ్యాపారం చేస్తున్న రేవంత్ రెడ్డి

**ఫోర్ల్ సిటీ ఓ కల్పిత నగరం మాత్రమే**
**బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్య**

హైదరాబాద్,అక్టోబర్3(): సీఎం రేవంత్.. రియల్ ఎస్టేట్ ఏజెంట్‌గా పని చేస్తున్నారు అంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై గౌడ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 69 కిలోమీటర్ల మే-ర మెట్రోను పూర్తి చేసి ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. మెట్రో రైలును రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు తీసుకువెళ్లాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారన్నారు.ండవ దశ మెట్రో పనులకు రూ.24 వేల కోట్లు బ్జడెట్ పెడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రూ.11 కోట్లు బడ్జెట్‌లో పెట్టిందన్నారు. ఫోర్త్ సిటీ ఒక కల్పిత నగరం అని.. ఫోర్త్ సిటీ అంటే పేపర్ పైన లేని నగరం అంటూ వ్యాఖ్యలు చేశారు. ఫోర్త్ సిటీకి మెట్రో తీసుకువెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. ఊహల నగరం కోసం హైదరాబాద్ నగరాన్ని సీఎం రేవంత్ రెడ్డి విస్మరిస్తున్నారని మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ దందా కోసమే ఫోర్త్ సిటీ అని సీఎం అంటున్నారన్నారు.

WWW.SIRANEWS.IN
సిరా న్యూస్
అక్షరమే ఆయుధంగా... ప్రజా శ్రేయస్సే ఆశయంగా...
శుక్రవారం, 4 అక్టోబరు 2024


## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ జి వి.శ్యామ్ ప్రసాద్ లాల్

సిరాన్యూస్, కాల్వశ్రీరాంపూర్



మండలంలోని పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జి వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ జి వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సందర్శించారు. ఈసందర్బంగా మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమ-స్యలు.,భూసేకరణ వివిధ సర్టిఫికెట్ల జారీ తదితర అంశాలపై రివ్యూ నిర్వహించారు.పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని తెలిపారు.

## రైతులు మోసపోకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలి : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

సిరాన్యూస్, ఆదిలాబాద్ :
పత్తి కొనుగోలు విషయంలో రైతులు దళారుల వ్యవస్థలో నష్టపోకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో పత్తి కొనుగోళ్ల సన్నదత ముందస్తు ఏర్పాట్ల సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సీసీఐల ద్వారా రైతుల నుండి కొనుగోలు చేసే పత్తి విషయంలో దళారీ వ్యవస్థ జోక్యం చేసుకోకుండా ఉండేందుకు అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దళారుల పైరవీలకు చెక్ పెట్టాలని పేర్కొన్నారు.సన్నకారు రైతులకు న్యాయం చేయాలని సూచనలు చేశారు.ఏజెన్సీ ప్రాంతమైన ఇంద్రవెల్లి,ఉట్నూర్ పరిధిలోని రైతులు నష్టపోకుండా అధికారులు ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు.కొందరు దళారులు రైతుల నుండి తక్కువ ధరలకు పంటలను కొనుగోలు చేసి మోసం చేస్తున్నారని,అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.వరంగల్ డిక్లరేషన్లో రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు.బోనస్ విషయంలో రైతులేవరు ఆందోళన చెందొద్దని, ప్రతి రైతుకు బోనస్ ఇచ్చి న్యాయం చేస్తామన్నారు.ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్,ఏఎస్పీ,వ్యవసాయ శాఖ అధికారులు,జీనింగ్ మిల్ యాజమానులు ,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న ఖానాపూర్‌లో వీహెచ్‌పీ సత్యపాన యోజన సమావేశం: నిర్మల్ జిల్లా సంయోజక్ కాశవేణి ప్రణయ్

సిరాన్యూస్, ఖానాపూర్
ఈనెల 19వ తేదీన ఖానాపూర్ లో విశ్వహిందూ పరిషత్ సత్యపాన యోజన సమావేశం నిర్వహించనున్నట్లు నిర్మల్ జిల్లా సంయోజక్



కాశవేణి ప్రణయ్ తెలిపారు. గురువారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలో సత్యపాన యోజన సమావేశం నిర్వహణపై బైటెక్ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఏర్పడి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించనున్న ఈ సమావేశానికి 20 గ్రామాల నుండి 93 మంది కార్యకర్తలు హాజరౌతారన్నారు. సమావేశంలో వీహెచ్పి నాయకులు గణపురం రాజేశ్వర్, జెట్టి వెంకటేష్, సిద్దు, సాయి, ఆసమ్ ఉదయ్, అల్లాడి వెంకటేష్, సింగ్ ప్రవీణ్, వంశీ, సుబ్బు, బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

సిరాన్యూస్, ఇంద్రవెల్లి
ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్



మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో వెడ్మ బొజ్జు పటేల్ ఇంద్రవెల్లి మండలంలోని బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలకు చెందిన మాజీ సర్పంచ్ కోరెంగ సుంకట్ రావు, మాజీ వైస్ ఎంపీపీ పద్వాల్ గోపాల్ సింగ్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మాజీ మండల అధ్యక్షుడు జుగ్నాక్ భారత్, లతో పాటు మండలంలోని పోల్లుగూడ, లింగాపూర్, ఆందుగూడ, తదితర గ్రామాలకు చెందిన పటేల్లు 60 మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలో అవుతుందని,ఇంద్రవెల్లి మండలంలోని పరిసర గ్రామీణ ప్రాంతాలలో కోట్ల రూపాయలతో రోడ్డు మురికి కాలువలు నిర్మించామని తెలిపారు.నీటి ఎద్దటిగల గ్రామాలను గుర్తించి బోరు వెల్స్ వేసి త్రాగు నీటి సమస్యను తీర్చమన్నారు. దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## రైతుల కోసం బీజేపీ దీక్ష చేయడం విడ్డూరం: కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్

సిరాన్యూస్, ఖానాపూర్
రైతుల కోసం బీజేపీ దీక్ష చేయడం విడ్డూరంగా ఉందని, రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి వారి ప్రాణలను పొట్టన పెట్టుకున్న పార్టీ బీజేపీ అని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులను పొట్టన పెట్టుకున్నా కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చడం సూచనీయమన్నారు. రాష్ట్రంలో లక్షల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసినా ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. బీజేపీ చిత్తశుద్ధి ఉంటే రైతులకు మద్దతు ధర ప్రకటించి వారి పట్ల సబ్సిడీ రుణాలు కేంద్ర ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షపాతిగా పేరు ఉన్నటువంటి కాంగ్రెస్ ను విమర్శించడం బీజేపీకి తగదని హెచ్చరించారు.



## సర్టిఫికెట్ వేరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా

సిరాన్యూస్, ఆదిలాబాద్
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో నిర్వహిస్తున్న డీ



ఎస్సీ సర్టిఫికెట్స్ పరిశీలన ప్రక్రియను గురువారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా పరిశీలించారు. ఈసందర్భంగా డీఈఓ, సిబ్బందిలో మాట్లాడి పలు వివరాలు తెలుసుకున్నారు. సర్టిఫికెట్స్ పరిశీలన అక్టోబర్ 5 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతు ందనీ,ఎనిమిది కమిటీల ద్వారా ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ల ద్వారా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతున్నదని తెలిపారు.
=======

## నిషేధిత మత్తు పదార్థాలు పట్టివేత: నిర్మల్ ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్‌రావు

సిరాన్యూస్, ఖానాపూర్
ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన కృత్రిమ కల్లులో కలిపే మత్తు పదార్థాలైన ఆల్ఫాజోలం, క్లోరో హైడ్రైట్‌లను పోలీసు స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కి తరలించారు. ఈఘటన గురువారం నిర్మల్ జిల్లా పట్టణంలో చోటు చేసుకుంది. నిర్మల్ ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్‌రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ ప్రొహిబిషన్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె. కె. ప్రదీప్ రావు ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలో సోదాలు నిర్వహించారు. పట్టణంలోని ధ్వారక నగర్ లో గంధం శ్రీనివాస్ ఇంట్లో సోదాలు జరుపగా 3.290కిలోలా ఆల్ఫాజోలం లభ్యమైంది. తరువాత అతనిని విచారించగ అతనికి సంబందించిన శాంతినగర్ లోని గోదాం లో తనిఖీ చేయగా 728 కిలోల క్లోరో హైడ్రైట్ పట్టుబడింది. గంధం శ్రీనివాస్ గౌడ్ ని విచారించగ క్లోర్ హైడ్రైట్ ని మహారాష్ట్ర లోని షోలాపూర్ కు చెందిన శీను బాయ్ , అల్పహెూజాలం ని రాజస్థాన్ కి చెందిన రూపసింగ్ అనే వ్యక్తుల నుండి సరఫరా



చేసుకుంటున్నామని తెలిపారు. ఈమేరకు గంధం శ్రీనివాస్ గౌడ్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.ఈ నిషేధిత పదార్థాల విలువ సుమారు రూ.43 లక్షలు ఉంటుందని తెలిపారు.ఈ దాడులలో ఎస్ టి ఎఫ్, టీం.బి ఎక్సైజ్ ఎస్సై బాలరాజ్, నిర్మల్ ఎక్సైజ్ ఎస్సై లు

## శ్రీ రాజ రాజేశ్వర విద్యాసంస్థలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సిరాన్యూస్, బజార్‌హత్నూర్
ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామంలోని గురువారం శ్రీ రాజ రాజేశ్వర విద్యాసంస్థల ఆధ్వర్యం లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈసందర్బంగా కళాశాల కరస్పాండెంట్ స్వర్ణలత మాట్లాడుతూ తెలంగాణ అత్యంత



వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ ఆడపడుచుల ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాల భాగంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన నుండి మన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా విద్యార్థినిలు చేసిన కోలాటం, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ఆధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు అజ్హార్ హుస్సేన్ కు ఘన సన్మానం

సిరాన్యూస్, నిర్మల్
నిర్మల్ జిల్లా కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ అజార్ హుస్సేన్ ఉమ్రా యాత్ర ముగించుకొని గుర-



ువారం వచ్చారు. ఈసందర్బంగా అజ్హార్ హుస్సేన్ ను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సయ్యద్ అర్జుమ%శీ%ద్ అలీ, మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, గాజులపేట్ కౌన్సిలర్ ఇమ్రాన్‌ఉల్లా వారికి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎనుగుల ప్రవీణ్, జునైద్, మెమన్, మహమ్మద్ అల్తాఫ్ ఆలియాస్ కిజార్, బాదర్ , యూనిస్ అలీ, రహేమని ఎం డి, ఆల్మాస్ ఆయిటి కృష్ణ ,పుప్పాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
======

## త్వరలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తాం : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

- అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం
-అదనపు రేషన్ దుకాణాలు ప్రారంభం


సిరాన్యూస్, ఇంద్రవెల్లి
గత 10సంవత్సరాలలో కెసిఆర్ హయాంలో ఒక్క నూతన రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని,దాని కారణంగా రైతు రుణమాఫీ కాలేదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.గురువారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి



మండలంలోని ఆంజి,వాల్గొండ, హిరాపూర్,భీంజీతండా, పిట్టబొంగరం గ్రామాలలో నూతన అదనపు రేషన్ దుకాణాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమ కోసం కృషి చేస్తుందన్నారు.త్వరలో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తామని అన్నారు.పేద కుటుంబం నుండి వచ్చిన తనకు పేద ప్రజల సమస్యలెంటో తెలుసని,గ్రామ ప్రజలు పడుతున్న కష్టాలను చూసి అదనపు రేషన్ దుకాణాలను మంజూరు చేశామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు.అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేర్చామని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 500 రూపాయలకు గ్యాస్ అందించామన్నారు .ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటును అందిస్తున్నామని,గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.త్వరలో ఇంద్రవెల్లి నుండి వడగావ్ వరకు అదే విధంగా జెండా గుడా గ్రామం వరకు రోడ్డు వేస్తామని తెలిపారు.అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ గ్రామ పటేల్లు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి: బీజేపీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్

సిరాన్యూస్, కాల్వ శ్రీరాంపూర్



సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్బంగా బీజేపీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ మాట్లాడుతూ మండల కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీహరినాథ్‌కు ఎల్‌ఓసీ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన శ్రీహరినాథ్ అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చేరారు. శ్రీహరినాథ్ కి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముందస్తుగా ముఖ్యమంత్రి సహాయ నిది నుండి మంజూరైన రూ.75,000/- ఎల్ ఓసి చెక్కును గురువారంశివపల్లి గ్రామంలోని తన నివాసంలో వారి కుటుంబ సభ్యులకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



WWW.SIRANEWS.IN
సిరా న్యూస్
అక్షరమే ఆయుధంగా... ప్రజా శ్రేయస్సే ఆశయంగా...
శుక్రవారం, 4 అక్టోబరు 2024


## బేలలో మహంకాళి ఆలయంలో కోలాహలం

సిరాన్యూస్, బేల
ఆదిలాబాద్ జిల్లా బేల మండల కేంద్రం సమీపంలోని మహంకాళి ఆలయం గురువారం భక్తులతో కిటకిటలాడింది. శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు తొమ్మిది రోజుల పాటు ఇక్కడ పూజలు అందుకుంటారు.అందులో భాగంగా తొలి రోజు బేలా తో పాటు సమీపంలోని గ్రామాల భక్తులు ఉదయం 6 గంటలకు ఆలయానికి చేరుకొని ప్రత్యేక హారతి నిర్వహించి పూజలు చేస్తున్నారు. తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.





## ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకు భూమి ఇవ్వాలి

తగిన నష్టపరిహారం ఇవ్వకుంటే ఆందోళన తప్పదు
ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఎంపి ఈటెల రాజేందర్

హైదరాబాద్,అక్టోబర్3(ఆ ఓఆర్ఆర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) వరకు ప్రధానమైన నాలుగు రహదారులు విస్తరణ విషయంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం లేదా భూమి కేటాయించాలని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భూ నిర్వాసితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు. పేద రైతుల స్థలాలను గుంజుకుని రైతులను బిచ్చగాళ్లను చేస్తానంటే ఎవరు ఊరుకోరని ఆయన హెచ్చరించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని అన్నారు. హైదరాబాద్ ధర్నాచౌక్‌లో ట్రిపుల్ ఆర్ రోడ్డు విస్తరణ సందర్భంగా భూనిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో



ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థలాలు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయంగా స్థలాలు, ఆర్థిక సహకారాన్ని అందించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ట్రిపుల్ ఆర్ చుట్టుపక్కల ఉన్న రైతులం తా పెద్ద సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నాలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్,బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎంపీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఐక్యవేదిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం, స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా రైతులను పట్టించుకోకుండా బిచ్చగాళ్లను చేస్తామంటేఎవరూ ఊరుకోరని ఈటల రాజేందర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులకు తన వంతు న్యాయం చేస్తానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.

--------------

## తిరుపతి లడ్డూలో కల్తీ వ్యవహారం

విచారణ నేటికి వాయిదా వేసిన సుప్రీం

న్యూఢిల్లీ,అక్టోబర్3(): తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యికల్తీ అంశంపై విచారణను సుప్రీంకోర్టు శుక్రవారం ఉదయం పదిన్నరకు వాయిదా వేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణపై కేంద్రం అభిప్రాయం చెప్పేందుకు రేపటి వరకూ సమయం కావాలని సొలిసిటర్ జనరల్ కోరడంతో విచారణ ప్రారంభమైన వెంటనే ధర్మాసనం శుక్రవారం ఉదయం పదిన్నకు కేసును వాయిదా వేస్తూ నిర్ణయం ప్రకటించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రెస్ మీట్ పెట్టి లడ్డూ కల్తీ అంశం గురించి ప్రకటించి నందున సిట్ విచారణపై సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యక్తం చేసింది. అందుకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయించే అంశంపై కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. అయితే కేంద్రం ఇంకా ఎలాంటి నిర్ణయం చెప్పకపోవడంతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాయిదా కోరారు. శుక్రవారం ఉదయం పదిన్నర గంటలకు జరిగే విచారణలో కేంద్రం చెప్పే అభిప్రాయాన్ని బట్టి సుప్రీంకోర్టు లడ్డూ కల్తీ అంశాన్ని ఏ దర్యాప్తు సంస్థ విచారణ చేయాలన్నది ఖరారు చేస్తారు. ఆ తర్వాత ఆయా సంస్థలు విచారణ ప్రారంభించే అవకాశం ఉంది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ అధికారి సర్వశ్రేష్ఠ త్రిపాఠి నేతృత్వంలో ఓ సిట్ ను నియమించింది. వారునాలుగు రోజుల పాటు తిరుమలతో పాటు ఏఆర్ డెయిరీలో కూడా పరిశీలించారు. అనేక వివరాలు తెలుసుకున్నారు. ప్రాధమిక నివేవది సిద్ధం చేసే టప్పటికీ సుప్రీంకోర్టు వ్యతిరేక వ్యాఖ్యలు చేయడంతో దర్యాప్తు నిలిపివేయాలని డీజీపీ నిర్ణయించుకున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారమే తదుపరి విచారణ ఉంటుందని తెలిపారు. ఒక వేళ సిట్ కు అనుమతి ఇస్తే.. విచారణ కొనసాగించే అవకాశం ఉంది. సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలకు అనుమతి ఇస్తే.. ఆయా సంస్థలు కేసును టేకప్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే పిటిషనర్లు మాత్రం.. ఎవరు దర్యాప్తు చేసినా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పర్యవేక్షణ ఉండాలని కోరుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్తలపై నమ్మకం లేదంటున్నారు.

## కేటీఆర్ ప్లెక్సీ దహనం : జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ

- కొండా సురేఖకు కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి
- ఆదిలాబాద్ లో నిరసన ప్రదర్శన

సిరాన్యూస్, ఆదిలాబాద్
తెలంగాణ రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖా మంత్రి కొండా సురేఖను



కించ పరిచేలా సోషల్ మీడియాలో వ్యాఖ్యలపై జిల్లా మహిళా కాంగ్రెస్ విభాగం భగ్గుమంది. దీనికి మూల కారణమైన మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ డిమాండ్ చేశారు.

గురువారం కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఆవరణలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నిరసన ప్రదర్శన నిర్వహించారు.కేటీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన ప్లెక్సీ ను దహనం చేశారు. పెళ్లయింది కళ్యాణ లక్ష్మి ఎప్పుడంటూ ఒక ఆడపడుచు మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించిన కేటీఆర్ వెంటనే మంత్రికి క్షమాపణ చెప్పాలని లేదంటే మరింత ఉద్రిక్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సోనియా,షబానా , జుబేదా , ఖమర్ బేగం, అఫ్రోజా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ , పట్టణ అధ్యక్షుడు గుడిపల్లి నగేష్, జైనథ్ మార్కెట్ కమిటి ఛైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్, జఫర్ అహ్మద్, లోక ప్రవీణ్ రెడ్డి ,పోరెడ్డి కిషన్, దొగ్గలి రాజేశ్వర్ ,ఖయ్యూం, సోమ ప్రశాంత్,రమేష్,మంచాల మల్లయ్య,సమీర్ అహ్మద్,సంతోష్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.
సిరాన్యూస్, జైనథ్

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన చర్యలు : ఎమ్మెల్యే పాయల్ శంకర్

## అదనపు తరగతులు నిర్మాణానికి భూమి పూజ

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా జైనథ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతులు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అదనపు తరగతుల నిర్మాణానికి రూ:13.50 లక్షల నిధుల వ్యయంతో నిర్మించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా, విద్యార్థులు కావలసిన సౌకర్యాలు, నిర్మాణంలో ఉన్న భవనాల పూర్తి చేసే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఉపాధ్యాయ ఖాళీల విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కాళీ పోస్టులలో విద్యా వాలంటరీల నియమించాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బీజేపీ నాయకులు బోయర్ విజయ్ , అశోక్ రెడ్డి, రాందాస్, రమేష్ రెడ్డి , రాకేష్ రెడ్డి, ప్రతాప్, విశాల్ పోతరాజు




రమేష్, ముకుందరావు, రాకేష్ , సీడం రాకేష్, సుభాష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు

## 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా పనిచేయాలి

## గత అయిదేళ్లలో తలసరి ఆదాయంలో తగ్గిన వృద్ధి రేటు

ప్రజల జీవన ప్రమాణాలు పెంచే కార్యక్రమాలపై దృష్టి
జీఎస్డీపీపై సచివాలయంలో చంద్రబాబు నాయుడు సమీక్ష

అమరావతి,అక్టోబర్3 ప్రభుత్వంలో వివిధ శాఖల్లో నూతన పాలసీలతో అన్ని రంగాలను గాడిన పెట్టి మళ్లీ ఆర్థిక వృద్ధి సాధించాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంతో ప్రభుత్వం పనిచేయాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం, సేవల రంగంలో వృద్ధి పై సచివాయలంలో సమీక్ష



నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయా శాఖల అధికారులు గత 10 ఏళ్ల కాలంలో పరిస్థితులను వివరించారు. గత పభుత్వం విధ్వంసకర విధానాలతో అన్ని రంగాలు తిరోగమనంలోకి వెళ్లాయని....దీంతో ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందని సీఎం అన్నారు. నేడు ప్రతిశాఖలో కొత్త పాలసీలు తీసుకువస్తున్నామని..వీటిని సమర్థవంతంగా అమలు చేసి ఆర్థిక పురోగతి సాధించాలని సీఎం అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు..ప్రజలపై అదనపు భారం లేకుండా ప్రభుత్వ ఆదాయం పెంచే విధానాలను అమలు చేయాలని సీఎం అన్నారు. వ్యవసాయం రంగంలో సమగ్ర యాంత్రీకరణ ద్వారా సాగు ఖర్చులు తగ్గించవచ్చన్నారు. ప్రభుత్వం అంటే పథకాలు ఇవ్వడం మాత్రమే కాదని...ఆయా రంగాలను బలోపేతం చేసి ప్రజల ఆదాయాలను పెంచడం ముఖ్యమని అన్నారు. 2014 తరువాత విభజన కష్టాలు ఉన్నా నాడు తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రం 13.7 శాతం గ్రోత్ రేట్ సాధించిందని...అయితే తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ రివర్స్ నిర్ణయాలతో వృద్ధి రేటు 10.59 శాతానికి తగ్గిందని సీఎం అన్నారు. 2019లో తెలంగాణతో పోల్చితే ఎపి జిఎస్డిపిలో వ్యత్యాసం కేవలం 0.20 శాతం ఉండేదని....ఆ వ్యత్యాసం 2024కు 1.5 శాతానికి పెరిగిందని సిఎం అన్నారు. 2014-15 మధ్య ఎపి ప్రజల తలసరి ఆదాయం రూ.93,903 ఉండగా....నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తలసరి ఆదాయం 2019 నాటికి రూ.1,54,031 పెరిగిందని సిఎం అన్నారు. తెలుగుదేశం హయాంలో తలసరి ఆదాయం వృద్ధి 13.21 శాతం ఉండగా..గత ప్రభుత్వంలో అది 9.06 శాతం మాత్రమే నమోదు అయ్యింది. ప్రజల తలసరి ఆదాయంలో వృద్ధి పడిపోయి.....ప్రజల జీవన ప్రమణాలు దెబ్బతిన్నాయన్నారు. నాడు తెలంగాణకు ఎపి మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం కేవలం 0.16 శాతం మాత్రమే ఉంటే...గత ప్రభుత్వంలో అది 1.84 శాతానికి పెరిగిందన్నారు. దక్షిణాది రాష్టాల్లో్ర ఎపి తలసరి ఆదాయంలో 5వ స్థానంలో ఉందని సిఎం అన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ శాఖలు విజన్ సిద్ధం చేసుకుని నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేయాలని సిఎం అధికారులకు సూచించారు. కొన్ని శాఖలు బాగా వెనకబడి ఉన్నాయని....వారు యాక్టివ్ కావాల్సిన అవసరం ఉందని సూచించారు. త్వరలో ఈ మూడు రంగాల్లో లక్ష్యాలపై ప్రణాళికలతో రావాలని సిఎం అధికారులను ఆదేశించారు. జనవరిలో పి 4 విధానాన్ని ఆచరణలోకి తెస్తున్నామన్నారు.

## దసరా, దీపావళి ప్రత్యేక రైళ్లు : జోన్ సీపీఆర్వో ఎ.శ్రీధర్

సిరాన్యూస్ ,సామర్లకోట
దసరా, దీపావళి పండుగల రద్దీ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. అలాగే సికింద్రాబాద్-తిరుపతి, కాచిగూడ-తిరుపతి మధ్య ప్రత్యేక సర్వీసులు అక్టోబరు 1వ తేదీ నుంచి నవంబరు 16 వరకు



ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు పేర్కొంది. కాచిగూడ-తిరుపతి(07063) ఏడు సర్వీసులు, తిరుపతి-కాచిగూడ (07064) ఏడు సర్వీసులు, సికింద్రాబాద్-తిరుపతి(07041) 14 సర్వీసులు, తిరుపతి-సికింద్రాబాద్(07042) 14 సర్వీసులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని జోన్ సీపీఆర్వో ఎ.శ్రీధర్ పేర్కొన్నారు. సికింద్రాబాద్-తిరుపతి రైళ్లు జనగామ, వరంగల్ మార్గంలో.. కాచిగూడ-తిరుపతి రైళ్లు ఉందానగర్, షాద్‌నగర్, మహబూబ్‌నగర్, గద్వాల మార్గంలో రాకపోకలు సాగిస్తాయి.

## ఇంద్రకీలాద్రిపై వైభవంగా శరన్నవరాత్రి

నేడు గాయత్రీదేవిగా దర్శనమివ్వనున్న దుర్గమ్మ

విజయవాడ,అక్టోబర్3(: విజయవాడ కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు అమ్మవారు గాయత్రీదేవిగా దర్శనమివ్వనున్నారు. శుక్రవారం కావడంతో ఆలయ అధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు. శరన్నవరాత్రులు ప్రారంభమైన తొలి రోజు గురువారం అమ్మవారు శ్రీబాలా త్రిపుర సుందరీగా అవతారంలో దర్శనమిచ్చారు. ఇక రెండో రోజు.. అంటే ఆశ్వయుజ శుక్ల పక్ష విదియ రోజు అమ్మవారు శ్రీగాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి రవ్వ కేసరితోపాటు పులిహోర నైవేద్యంగా సమర్పిస్తారు. బ్లూ కలర్ చీరతో అమ్మవారిని అలంకరిస్తారు.

పంచముఖ రూపంలో ఉండే ఈ అమ్మవారిని కొలిస్తే.. సకల మంత్ర సిద్ధి, తేజస్సుతోపాటు జ్ఞానం లభిస్తాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. చతుర్వేద స్వరూపమైన శ్రీ గాయత్రీదేవి తేజోవంతమైన అయిదు ముఖాలతో జ్ఞాన జ్యోతులను వెదజల్లుతూ ఉంటుంది. శంఖం, చక్రం, గద,



అంకుశం ధరించి శోభనమూర్తిగా ఈ రూపంలో అమ్మవారు కొలువై ఉంటారు. దైవ శక్తులకే గాయత్రి మాత మూలాధారమన్న సంగతి అందరికీ తెలిసిందే. ఇక ఈ గాయత్రీదేవి అలంకారంలో అమ్మవారిని ఆరాధిస్తే మాత్రం విద్యార్థులు చదువుల్లో బాగా రాణిస్తారని వారు స్పష్టం చేస్తున్నారు. పంచముఖాలు కలిగిన ఈ గాయత్రి మాత పంచభూతాలకు ప్రతీక అని శాస్త్ర పండితుల ఉవాచ. ప్రపంచం సుభిక్షంగా ఉండేందుకు అనుసరించే మార్గాల్లో గాయత్రీదేవి అర్చన ఒకటని వారు వివరిస్తున్నారు. ఆ క్రమంలోనే ఈ శరన్నవరాత్రుల వేళ.. గాయత్రీదేవిని పూజిస్తే విశేష ఫలితాలుంటాయని వారు చెబుతున్నారు. ఈ రోజు గాయత్రీదేవి మంత్రాన్ని పఠించి, అమ్మవారికి వడపప్పు, పానకం, పచ్చి చలిమిడితో పాటు అల్లం గారెలు నివేదన చేయాలని వారు వివరిస్తున్నారు. దీంతో అమ్మవారు మనల్ని చల్లగా కాపాడతారని వారు పేర్కొంటున్నారు. మామూలుగా శుక్రవారం అంటేనే మహాలక్ష్మి. ఆ రోజు తెలుగు రాష్టాల్లో్రని అమ్మవారి దేవాలయాలకు భక్తులు పోటెత్తుతారు. శ్రీదుర్గమ్మ శుక్రవారం శ్రీగాయత్రి మాతగా దర్శనమివ్వనున్నారు. ఆమెను దర్శించుకునేందుకు లక్షలాది మంది భక్తులు ఇంద్రకీలాద్రికి తరలిరానున్నారు.

------

# మదుపరిపై కాసుల వర్షం ఆల్‌టైమ్ హై రికార్డుల్లో పరుగులు పెడుతున్న దేశీయ స్టాక్ మార్కెట్లు..



న్యూఢిల్లీ, అక్టోబర్ 2: ఆల్‌టైమ్ హై రికార్డుల్లో పరుగులు పెడుతున్న దేశీయ స్టాక్ మార్కెట్లు.. అదే స్థాయిలో మదుపరులకు లాభాలను తెచ్చిపెడుతున్నాయి. ఈ ఏడాది ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లపై కాసుల వర్షం కురిసింది మరి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) నమోదిత సంస్థల మార్కెట్ విలువ ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా రూ.110.57 లక్షల కోట్లు ఎగిసింది. గడిచిన 9 నెలల్లో నిరంతర మార్కెట్ ర్యాలీ.. మదుపరుల సంపదను రూ.110,57,617.40 కోట్లు పెంచి రూ.4,74,86,463.65 కోట్ల (5.67 ట్రిలియన్ డాలర్ల)కు చేర్చింది. గత నెల 27న మునుపెన్నడూ లేనివిధంగా రూ.477.93 లక్షల కోట్లను తాకడం గమనార్హం.

బీఎస్ఈలో పెద్ద, మధ్య, చిన్న శ్రేణి సూచీలుగా చెప్పుకొనే సెన్సెక్స్, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లు ఈ ఏడాది దుమ్మురేపాయి. సెన్సెక్స్ 12,026.03 పాయింట్లు లేదా 16.64 శాతం ఎగబాకింది. ఈ ఏడాది ఆరంభంలో 72,271.94 వద్దే ఉండగా, ఇప్పుడు 84,266.29 వద్ద ఉన్నది. ఇక సెప్టెంబర్ 27నైతే ఆల్‌టైమ్ హై 85,978.25 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సైతం 12,645.24 పాయింట్లు లేదా 34.32 శాతం పుంజుకున్నది. స్మాల్‌క్యాప్ 14,777.09 పాయింట్లు లేదా 34.62 శాతం పెరిగింది. దీంతో ఓవరాల్‌గా బ్లూచిప్, మిడ్, స్మాల్‌క్యాప్ షేర్లలో పెట్టుబడులు పెట్టిన సగటు మదుపరికి ఈ ఏడాది లాభాలు దక్కాయనే చెప్పవచ్చు.

ఫిబ్రవరి 1 నుంచి..వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 మొదలు క్వాలిఫైడ్ స్టాక్ బ్రోకర్లు సైతం ఏఎస్‌బీఏ సౌకర్యం మాదిరే తమ క్లయింట్లకు యూపీఐ ఆధారిత బ్లాక్ మెకానిజంను వినియోగించి సెకండరీ మార్కెట్‌లో ట్రేడింగ్ సదుపాయాన్ని కల్పించాల్సి ఉంటుంది. లేదా 3 ఇన్ 1 ట్రేడింగ్ ఖాతా (సేవింగ్స్, డీమ్యాట్, ట్రేడింగ్ అకౌంట్లు ఒకే అకౌంట్‌లో కలిసి ఉన్న) సదుపాయాన్నైనా ఇవ్వాల్సి ఉంటుంది. మదుపరుల సాధికారతే లక్ష్యంగా సెబీ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది. ఇదిలావుంటే మున్సిపల్ బాండ్ల సబ్‌స్క్రైబర్స్ కోసం పన్ను ప్రోత్సాహకాలను తేవాలని కేంద్ర ప్రభుత్వాన్ని సెబీ కోరింది. అప్పుడే డిమాండ్ బాగుంటుందని అభిప్రాయపడింది. మౌలికాభివృద్ధికి కావాల్సిన నిధుల కోసం ఈ బాండ్లను సర్కారు విక్రయిస్తున్న విషయం తెలిసిందే. మౌలిక రంగ ప్రాజెక్టుల కోసం బాండ్ల ద్వారా 1997 నుంచి మున్సిపాలిటీలు రూ.2,700 కోట్లను సమీకరించాయి.

ఈ ఏడాది దేశీయ స్టాక్ మార్కెట్లు ఇంతలా మదుపరులకు లాభాలను పంచిపెట్టడానికి కారణం మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీలోకి భారీ ఎత్తున వచ్చిన పెట్టుబడులే. విదేశీ సంస్థాగత మదుపరుల (ఎఫ్ఐఐ) నుంచి అమ్మకాల ఒత్తిడి కొనసాగుతున్నా.. ఈక్విటీ మార్కెట్లు రికార్డు హైలను చేరుతూపోయాయి. దేశీయ మదుపరులు కొనుగోళ్లకు పెద్దపీట వేయడం ఇందుకు కలిసొచ్చింది. అలాగే మిడ్, స్మాల్‌క్యాప్ సూచీల్లో పెట్టుబడులు రిటైల్ ఇన్వెస్టర్లకు లాభించాయి. మొత్తంగా చూసినట్టైతే ఈ 2024 సంవత్సరం భారతీయ స్టాక్ మార్కెట్లలో ఎప్పుడూలేని ఉత్సాహాన్ని నింపింది.

గడిచిన కొద్దివారాలుగా భారతీయ స్టాక్ మార్కెట్లలో జరుగుతున్న ర్యాలీ.. అమెరికా ఫెడ్ రిజర్వ్ తగ్గించిన వడ్డీరేట్లు, రాబోయే ద్రవ్యసమీక్షల్లోనైనా ఆర్బీఐ వడ్డీరేట్లకు కోత పెడుతుందన్న ఆశలతోనేనని చెప్పవచ్చు. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలున్నా అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో నడుస్తుండటం కూడా దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్‌మెంట్ సెంటిమెంట్‌ను పెంచింది. గత నెల కేవలం వారం రోజుల్లోనే సెన్సెక్స్ 2వేల పాయింట్లు పెరగడం మార్కెట్‌లో కొనుగోళ్ల ఉత్సాహానికి నిదర్శనంగా నిలుస్తున్నది.




# గిలీడ్‌తో రెడ్డీస్, హెటిరో జట్టు గిలీడ్ సైన్సెస్

న్యూఢిల్లీ, అక్టోబర్ 2: గిలీడ్ సైన్సెస్ ఐర్లాండ్ యూసీతో హైదరాబాదీ ఔషధ రంగ సంస్థలు డాక్టర్ రెడ్డీస్, హెటిరో జట్టు కట్టాయి. హెచ్ఐవీ చికిత్సలో వినియోగించే లెనకాపవిర్ డ్రగ్ తయారీ, మార్కెటింగ్ కోసం ఇరు కంపెనీలు గిలీడ్‌తో నాన్-ఎక్స్‌క్లూజివ్, రాయల్టీ-ఫ్రీ వాలంటరీ లైసెన్సింగ్ ఒప్పందాలను చేసుకున్నాయి. భారత్‌తోపాటు మరో 120 దేశాల్లో ఈ భాగస్వామ్యాలు కొనసాగుతాయి. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనల్లో రెడ్డీస్, హెటిరో కంపెనీలు తెలియజేశాయి. లెనకాపవిర్‌కు అమెరికా ఔషధ నియంత్రణ మండలి ఆమోదం ఉన్నది. అయినప్పటికీ ఎయిడ్స్‌ను నిరోధించడంలో లెనకాపవిర్ పనితీరును ఇంకా ప్రపంచ దేశాలు గుర్తించాల్సి ఉన్నది.

# మహీంద్రా థార్ 'రాక్స్'.. గంటలో లక్షన్నరకు పైగా బుకింగ్స్



ఆటోమొబైల్ కంపెనీ మహీంద్రా అండ్ మహీంద్రా మార్కెట్లోకి కొత్తగా తీసుకొచ్చిన మహీంద్రా థార్ రాక్స్ ( బుకింగ్స్‌లో దూసుకెళ్లింది. గంటలోపే లక్షన్నరకు పైగా బుకింగులు నమోదయ్యాయని కంపెనీ తెలిపింది. 5 డోర్‌తో తీసుకొచ్చిన ఈ థార్‌ను ఆవిష్కరించినప్పటి నుంచే మార్కెట్లో మంచి క్రేజ్ సంపాదించుకుంది.

లాంచ్ సమయంలో అక్టోబర్ 3 నుంచే బుకింగులు మొదలవుతాయని మహీంద్రా వెల్లడించింది. దీంతో ఈ రోజు ఉదయం 11 గంటల నుంచి బుకింగ్ ప్రక్రియ ప్రారంభించింది. ప్రారంభమైన గంటలోపే 1,76,218 బుకింగులు అందుకుంది. ఈ విషయాన్ని కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. మహీంద్రా కొత్తథార్‌కు ఇంతటి ఆదరణ చూపించిన వినియోగదారులపై సంతోషం వ్యక్తంచేసింది. డెలివరీకి సంబంధించిన విషయాల్ని త్వరలోనే వెల్లడిస్తామని ప్రకటించింది.

మహీంద్రా 5డోర్ థార్ పెట్రోల్, డీజిల్ రెండు ఆప్షన్లలో అందుబాటులో ఉంది. పెట్రోల్ బేసిక్ వేరియంట్ ధర రూ.12.99 లక్షల (ఎక్స్-షోరూమ్), డీజిల్ వెర్షన్ రూ.13.99 లక్షల (ఎక్స్- షోరూమ్) నుంచి ప్రారంభం అవుతోంది. ఇందులోని 2.0 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ 160 బీహెచ్‌పీ శక్తిని, 330ఎన్ఎమ్ టార్క్‌ని అందిస్తుంది. ఇక 2.2 లీటర్ల %ఎఝఒఎ% డీజిల్ ఇంజిన్ 150 బీహెచ్‌పీ శక్తిని, 330ఎమ్ఎమ్ టార్క్‌ని ఉత్పత్తి చేస్తుంది. ఈ రెండు ఇంజిన్లు సిక్స్ స్పీడ్ మాన్యువల్, ఆటో మెటిక్ గేర్ బాక్స్‌తో వస్తున్నాయి. సిక్స్ డబుల్ స్టాక్డ్ స్లాట్స్, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్ ల్యాంప్‌లు ఉన్నాయి. వెనకభాగంలో సీ-షేప్డ్ ఎల్ఈడీ టెయిల్‌లైట్స్, టెయిల్‌గేట్-మౌంటెడ్ స్పేర్ వీల్ అమర్చారు. 10.25 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టంతో వస్తోంది. ఇది యాపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటోకి సపోర్ట్ చేస్తుంది.

# విస్తరణ బాటలో ఎస్బీఐ.. ఈ ఏడాది కొత్తగా 600 శాఖలు: చైర్మన్ సీఎస్ శెట్టి



న్యూఢిల్లీ, అక్టోబర్ 2: దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) విస్తరణ బాట పట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా కొత్తగా 600 శాఖలను ప్రారంభించాలనుకుంటున్నట్లు బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, రెసిడెన్షియల్ టౌన్‌షిప్పుల్లో కొత్తగా వీటిని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ 137 శాఖలను ప్రారంభించగా, వీటిలో 59 శాఖలు గ్రామీణ ప్రాంతాల్లో నెలకొల్పింది. ప్రస్తుతం బ్యాంక్ దేశవ్యాప్తంగా 22,542 శాఖలు, 65వేల ఏటీఎంలు, 85 వేల బిజినెస్ కరస్పాండెంట్లను కలిగివున్నది. బ్యాంక్‌కు 50 కోట్ల మంది ఖాతాదారులు ఉన్నారని, ప్రతి భారతీయుడి కుటుంబానికి బ్యాంకింగ్ సేవలు అందించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. బ్యాంక్‌తో అనుబంధంతో ఉన్నవారందరి దృష్టిలో ఉత్తమ బ్యాంక్‌గాను, అత్యంత విలువైన బ్యాంక్‌గా తీర్చిదిద్దడమే తమ తదుపరి లక్ష్యమని పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో శెట్టి వెల్లడించారు.

డిపాజిట్లను ఆకట్టుకోవడానికి బ్యాంక్ త్వరలో వినూత్న పథకాలను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ఆయన ప్రకటించారు. రికరింగ్ డిపాజిట్, సిప్ కాంబోలో వినూత్న ఉత్పత్తులను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. సహజంగా ఎవరూ రిస్క్ ఆస్తుల్లో లేదా స్పెక్యులేటివ్ ఆస్తుల్లో పెట్టుబడులు పెట్టాలనుకోరు, వీరికి బ్యాంకింగ్ పథకాలు సరైనవని, వీరికోసం నూతన ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావాలనుకుంటున్నట్లు చెప్పారు. వీటితోపాటు డిపాజిట్లను మొబలైజేషన్ చేయడానికి ఇప్పటికే బ్యాంక్ పలు కీలక చర్యలు తీసుకుంటున్న విషయాన్ని వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఎన్నో శాఖలు ఉన్నాయని, వీటిలో డిపాజిట్లకు సంబంధించిన అన్ని వివరాలు తెలుసుకోవచ్చునని ఆయన సూచించారు.

# సింగిల్ చార్జింగ్‌తో 581 కిలోమీటర్లు

హైదరాబాద్, అక్టోబర్  దేశీయంగా ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రముఖ కార్ల తయారీ సంస్థ స్కోడా..సరికొత్త ఈవీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పోటీని తీవ్రతరం చేయాలనే ఉద్దేశంతో ఎల్రోక్ మాడల్‌ను ప్రవేశపెట్టింది. 82 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన ఈ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 581 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. కేవలం 6.6 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు గంటకు 180 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. దీంతోపాటు మరో మాడల్ ఎల్రోక్ 50ని కూడా పరిచయం చేసింది. 52 కిలోవాట్ల బ్యాటరీతో తయారైన ఈ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 375 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఈ రెండు మాడళ్లు రియర్ డ్రమ్ బ్రేక్స్ ఉన్నాయి. ఐదుగురు కూర్చోవడానికి వీలుండే విధంగా డిజైన్ చేసిన ఈ కారులో 13 ఇంచుల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, పూర్తిస్థాయిలో డిజిటల్ స్క్రీన్, 470 లీటర్ల బూట్ స్పేస్ వంటి ఫీచర్లు ఉన్నాయి.




# గూగుల్ పే నుంచి క్షణాల్లోనే రూ. 50 లక్షల లోన్స్

మన దేశంలో చాలా మంది వ్యక్తులకు ఏదో ఒక కారణంతో డబ్బు అవసరం అవుతుంది. ఈ క్రమంలో ఎవరికైనా అకస్మాత్తుగా లోన్స్ అవసరం అయితే ఇటివల కాలంలో అనేక మంది లోన్ యాప్స్ కోసం వెతుకుతున్నారు. మరికొంత మంది మాత్రం బ్యాంకు నుంచి రుణం పొందడానికి ఆసక్తి చూపిస్తున్నారు. బ్యాంక్ నుంచి లోన్ పొందాలంటే కనీసం 7 నుంచి 10 రోజుల వరకు పడుతుంది.

కానీ త్వరగా లోన్స్ ఇచ్చేందుకు ఇప్పుడు కూడా సిద్ధమైంది. మీరు ఇంట్లోనే కూర్చుని Google Pay యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో లోన్స్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అంతేకాదు మీరు ఏకంగా రూ. 50 లక్షల వరకు గూగుల్ పే నుంచి గోల్డ్ లోన్స్ తీసుకునే ఛాన్స్ ఉంది. అందుకోసం ముత్తూట్ ఫైనాన్స్ సంస్థతో డీల్ కుదుర్చుకున్నారు. ఇక పర్సనల్ లోన్స్ అయితే రూ. 5 లక్షల వరకు పొందవచ్చు.

అయితే Google Pay పర్సనల్ లోన్ తీసుకోవడానికి ఎలాంటి అర్హతలు ఉండాలి, అవసరమైన పత్రాలు ఏంటి, దరఖాస్తు ప్రక్రియ ఎలా అనే సమాచారాన్ని ఇక్కడ తెలుసుకుందాం. ఎవరైనా Google Pay నుంచి పర్సనల్ లోన్ కోసం అప్లై చేయాలనుకుంటే తప్పనిసరిగా కింది అర్హతలను కల్గి ఉండాలి.

ముందుగా, మీరు Google Pay UPI IDని కలిగి ఉండాలి



ఈ లోన్ కోసం దరఖాస్తు చేసుకునే వ్యక్తికి కనీస వయస్సు 21 సంవత్సరాలు, గరిష్ట వయస్సు 57 సంవత్సరాలు ఉండటం తప్పనిసరి

Google Pay పర్సనల్ లోన్ కోసం దరఖాస్తు చేసుకునే వ్యక్తి CIBIL స్కోర్ కనీసం 600 ఉండాలి

మీరు మరే ఇతర బ్యాంక్ ద్వారా డిఫాల్ట్‌గా ప్రకటించబడి ఉండకూడదు

Google Pay పర్సనల్ లోన్ కోసం అవసరమైన పత్రాలు

1. ఆధార్ కార్డ్
2. పాన్ కార్డ్
3. ఆదాయ ధృవీకరణ పత్రం
4. మొబైల్ నంబర్
5. ఇ-మెయిల్ 6. గత 4 నెలల బ్యాంక్ స్టేట్‌మెంట్
7. పాస్‌పోర్ట్ సైజు ఫోటో

పర్సనల్ లోన్ కోసం ఆన్‌లైన్‌లో ఎలా దరఖాస్తు చేయాలి?

మీరు ముందుగా Google Pay యాప్‌ను ప్లే స్టోర్ నుంచి ఇన్‌స్టాల్ చేయాలి

ఆ తర్వాత మీ ఫోన్ నంబర్ వంటి వివరాలను నమోదు చేయాలి

ఆ క్రమంలో జీపేలో బిజినెస్ ఫీచర్‌ను ఓపెన్ చేయాలి

తర్వాత దానిని క్రిందకు స్క్రోల్ చేస్తే మీకు ఫైనాన్స్ ఫీచర్ కనిపిస్తుంది

ఫైనాన్స్ ఫీచర్లో మీకు అనేక రకాల లోన్స్ యాప్స్ అందుబాటులో ఉంటాయి

వాటిలో మీకు నచ్చిన దానిని ఎంపిక చేసుకుని లోన్ కోసం దరఖాస్తు చేయవచ్చు


ఆ క్రమంలో మీ వివరాలను నమోదు చేసిన తర్వాత మీ అర్హతను బట్టి లోన్ ఇస్తారు

### మంత్రి సురేఖ వ్యాఖ్యలపై చిత్రసీమ భగ్గు

# మండిపడ్డ పరిశ్రమకు చెందిన ప్రముఖులు

## చిరు సహా అగ్రతారలంతా ఆగ్రహం

కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో సమంత, నాగచైతన్య, నాగార్జున పేర్లను ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ



చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆమె వ్యాఖ్యలపై చిత్రసీమ సీరియస్ అయ్యింది. ఆమె తీరును పరిశ్రమకు చెందిన వారంతా ముక్తకంఠంతో



ఖండించారు. ఆమె బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక చిత్రసీమను బజారుకీడ్చడం తగదని హితవు పలికారు. కొండా వ్యాఖ్యలను ఖండిస్తూ అగ్ర కథానాయకుడు చిరంజీవి, వెంకటేశ్, మహేశ్ బాబు, రామ్‌గోపాల్ వర్మ, రవితేజ, దర్శకుడు శంకర్ తదితరులు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. గౌరవనీయులైన మహిళా మంత్రి చేసిన అవమానకర వ్యాఖ్యలు చూసి నేను చాలా బాధపడ్డానని చిరంజీవి అన్నారు. త్వరితగతిన వార్తల్లో నిలిచేందుకు సెలబ్రిటీలు.. సినీ కుటుంబానికి చెందిన వ్యక్తులను సాఫ్ట్ టార్గెట్ చేసుకోవడం సిగ్గు చేటు. చిత్ర పరిశ్రమకు చెందిన సభ్యులపై ఇలాంటి మాటల దాడులను మేమంతా ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నాం. రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తులు, మరీ ముఖ్యంగా మహిళలపై ఇలాంటి ఆరోపణలు చేసి



దిగజారవద్దు. సమాజాభివృద్ధి కోసం మేము మా నాయకులను ఎన్నుకుంటాం. ఇలాంటి వ్యాఖ్యలు చేసి వారు తమ స్థాయిని తగ్గించుకోకూడదు. రాజకీయ నాయకులు, గౌరవప్రదమైన స్థానాల్లో ఉన్నవారు



ఎంతోమందికి స్ఫూర్తిగా నిలవాలని చిరంజీవి పేర్కొన్నారు. నాగార్జున కుటుంబాన్ని అత్యంత దారుణంగా అవమానపరిచిన కొండా సురేఖ కామెంట్లకు నేను షాక్ అయ్యా. ఆమె తన రాజకీయ ప్రత్యర్థి మీద పగ తీర్చుకునే క్రమంలో అత్యంత గౌరవప్రదమైన నాగార్జున కుటుంబాన్ని లాగడం ఏ మాత్రం సహించకూడనిదని దర్శకుడు రాంగోపాల్ వర్మ అన్నారు.

ఇతరుల వ్యక్తిగత పరిస్థితిని రాజకీయాల కోసం వాడటం నన్నెంతో బాధించింది. బాధ్యతాయుతమైన స్థానంలో ఉండి రాజకీయ లబ్ధి కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం అని నటుడు వెంకటేశ్ అన్నారు. ముఖ్యమైన నాయకత్వ స్థానాల్లో ఉన్న వ్యక్తులు సంయమనం, సానుభూతి పాటించాలని కోరుతున్నా. మీ చర్యలు, మాటలు జనాల్లో స్ఫూర్తి నింపేలా ఉండాలని కోరుకుంటున్నా అని వెంకటేశ్ పేర్కొన్నారు. ఓ కేబినెట్ మంత్రి నుంచి ఇలాంటి వ్యాఖ్యలు వినటం చాలా బాధాకరం. ఎలాంటి సమాజంలో మనం బతుకుతున్నాం అని నిర్మాత



స్వప్నదత్ అన్నారు. ప్రతిసారీ రాజకీయ నాయకులు సినీ పరిశ్రమకు చెందినవారిపై ఇలాంటి నిందలు వేయడం కోపం తెప్పిస్తోందని మంచు లక్ష్మి అన్నారు. రాష్ట్రంలో ఏదైనా భయంకరమైన సంఘటన జరిగినప్పుడు రాజకీయ నాయకులు వారి అజెండాల కోసం సినీ




ప్రముఖుల నుంచి మద్దతు కోరుతారు. ఓ మహిళ నుంచి ఇలాంటి ఆరోపణలు మరింత ఎక్కువ బాధ కలిగిస్తున్నాయి. ఇలా రాజకీయాల్లోకి లాగొద్దు. ఇది చాలా అన్యాయం అన్నారు. మీరు కేవలం మహిళలను అవమానించ డమే కాదు.. తెలంగాణకు గర్వకారణమైన మొత్తం సినీ పరిశ్రమను అగౌరపర్చారు. ఇలాంటి విషయాల నుంచి ప్రజలను పాలించడం వైపు దృష్టి మరల్చండి. మీ గౌరవం ఇప్పటికే తగ్గిపోయింది. దానిని మరింత దిగజార్చద్దనిహీరో సుధీర్ బాబు పేర్కొన్నారు. వ్యక్తిగత జీవితాలను రాజకీయ వివాదంలోకి లాగడం గీత దాటడమే. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకులు.. ఇతరులపై గౌరవంగా వ్యవహరించాలి. ముఖ్యంగా సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని నిరాధార, నిర్లక్ష్యపూరిత వ్యాఖ్యలు చేస్తే తేలిగ్గా తీసుకోం. ఇలాంటి ఆరోపణలను మేం ఎన్నటికీ సహించబోం అని నిర్మాత ఎస్‌కేఎన్ తెలిపారు.

## కొండా సురేఖ వ్యాఖ్యలపై నిరసనలు ఎక్స్ వేదికగా నటీనటుల పోస్టులు

కొండా సురేఖ వ్యాఖ్యలపై ఇప్పటికే కొందరు నటులు స్పందించగా.. తాజాగా మహేశ్‌బాబు, రవితేజ, మంచు మనోజ్, సంయుక్త మేనన్, తేజ సజ్జా ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. మా సినీ కుటుంబానికి చెందిన ప్రముఖులపై మంత్రి కొండా సురేఖ గారు చేసిన వ్యాఖ్యలు నన్నెంతో బాధించాయి. ఒక కుమార్తెకు తండ్రిగా.. ఒక భార్యకు భర్తగా.. ఒక తల్లికి కుమారుడిగా ఒక మహిళా మంత్రి మరో మహిళపై చేసిన ఈ ఆమోదయోగ్యం కాని వ్యాఖ్యలు తీవ్రంగా కలచివేశాయి. ఇతరుల మనోభావాలను దెబ్బతీయనంత వరకూ వాక్ స్వేచ్ఛను ఉపయోగించుకోవచ్చు. ఇలాంటి చౌకబారు, నిరాధారమైన ఆరోపణలను నేను తీవ్రంగా ఖండిస్తున్నా. మన దేశంలో ఉన్న మహిళలతోపాటు సినీ ప్రముఖులను గౌరవమర్యాదలతో చూడాలని మహేశ్‌బాబు పేర్కొన్నారు. రాజకీయ యుద్ధం పేరుతో గౌరవప్రదమైన వారిపై ఓ మహిళా మంత్రి నీచమైన ఆరోపణలు చేయడం నన్ను



భయాందోళనకు గురిచేసింది. ఇది అవమానకరమైన చర్య. తమ రాజకీయ శత్రుత్వాల్లోకి అమాయక వ్యక్తులను, ముఖ్యంగా మహిళలను లాగకూడదు. సామాజిక విలువలు పెంచుతూ రాజకీయ నాయకులు అందరికీ స్ఫూర్తిగా నిలవాలని న టుడు రవితేజ పేర్కొన్నారు. అక్కినేని నాగార్జున కుటుంబంపై కొండా సురేఖ గారు మాట్లాడిన తీరు చాలా బాధాకరం. రాజకీయ ప్రయోజనాల కోసం సినిమా వారిని టా÷–గ్గ÷ట్ చేయడం శోచనీయం. రాష్ట్రాలకు ఎప్పుడు ఏ విపత్తు వచ్చినా మేమున్నామంటూ ముందుకువచ్చే సినిమా వారిని చులకన చేస్తూ మాట్లాడటం చాలా తప్పు. సురేఖ గారు ఇది మొదలెట్టింది మీరే.. దీన్ని సంస్కారవంతంగా ముగించాల్సిన బాధ్యత కూడా మీదే అని దర్శకుడు హరీశ్ శంకర్ అన్నారు. మంత్రి కొండా సురేఖ గారి నుంచి ఇలాంటి నిరాధారమైన వ్యాఖ్యలు వినడం



బాధాకరం. అధికారంలో ఉన్న మహిళగా, ఏ రంగంలోనైనా మహిళలు విజయం సాధించడం ఎంత కష్టంతో కూడుకున్నదో మీరు అర్థం చేసుకోవాలి. రాజకీయ లబ్ది కోసం సినీతారల వ్యక్తిగత జీవితాలపై స్త్రీ ద్వేషం, తప్పుడు ఆరోపణలు చేయడం ఆమోదయోగ్యం కాదని మంచు మనోజ్ అన్నారు.


ఇతరుల దృష్టి పడటం కోసం వేరే వాళ్ల వ్యక్తిగత జీవితాలపై సులభంగా ఆరోపణలు ఎలా చేయగలుగుతున్నారు? సినీ తారల పేర్లను ఉపయోగించి, వారి వ్యక్తిగత జీవితాలపై నిరాధారమైన ఆరోపణలు చేయడం అమర్యాదకరం.ఒక మహిళా మంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇబ్బందికరంగా అనిపించిందని సంయుక్త అన్నారు. నటీనటులపై మీకు ఇలాంటి నిస్సారమైన అభిప్రాయం ఉండటం నిజంగా బాధాకరం. నటీనటులుగా.. విరాళాలు, సేవా కార్యక్రమాలు, పన్నులు చెల్లిస్తూ సామాజిక సేవలో మేము ముందంజలో ఉన్నాం. మేము ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేసినప్పటికీ ఇతరుల దృష్టి పొందడం కోసం మమ్మల్నే అన్యాయంగా టా÷–గ్గ÷ట్ చేస్తుంటారు. రాజకీయ లబ్ది కోసం వ్యక్తిగత జీవితాలను హరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. రాజకీయాలకు మా జీవితాలను దూరంగా ఉంచాలని కోరుతున్నానిని తేజ సజ్జా అన్నారు. తన రాజకీయ ప్రయోజనాల కోసం శ్రీమతి కొండా సురేఖ ఇలాంటి అసహ్యమైన కామెంట్స్ చేయడం చూసి బాధగా అనిపించింది. నిరాధారమైన వదంతులు, సినీ ప్రముఖుల వ్యక్తిగత జీవితాలపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని నటుడు రాజశేఖర్ అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకురాలు ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన ప్రముఖుల గురించి బహిరంగ వేదికపై

అవమానకరమైన ఆరోపణలు చేయడం బాధాకరం. దయచేసి మా పరిశ్రమను గౌరవించాలని రాజకీయ నాయకులను అభ్యర్థిస్తున్నానని సందీప్ కిషన్ అన్నారు. రాజకీయాల కోసం సినీ, టీవీ ప్రముఖుల వ్యక్తిగత జీవితంపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదు. ఈవిషయంపై మేమంతా ఒకే కుటుంబంగా నిరసన తెలియజేస్తున్నాం. క్లిక్స్ కోసం ఇష్టం వచ్చిన థంబ్‌నెయిల్స్ పెట్టి వీడియోలు పోస్ట్ చేయొద్దని అభ్యర్థిస్తున్నా. ఇతరుల వృత్తుల మాదిరిగానే మా వృత్తినీ గౌరవించండని సుమ కనకాల అన్నారు.

## సినిమా వాళ్లను టార్గెట్ చేయడం ఫ్యాషన్

### మండిపడ్డ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ

తెలంగాణ మంత్రి కొండా సురేఖ వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీనియర్ దర్శకనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ తెలిపారు. బాధ్యతగల పదవిలో ఉన్నవారు జాగ్రత్తగా మాట్లాడాలని హితవు పలికారు. మంత్రిగా కొండా సురేఖకు ఏం తెలుసో తెలీదో గానీ.. ముందు గైడ్ లైన్స్ ఫాలో కావాలని విమర్శించారు. ప్రతి ఒక్కరికీ సినిమా ఇండస్ట్రీలో వారిని టార్గెట్ చేసి



మాట్లాడటం తమాషా అయిపోయిందంటూ మండిపడ్డారు. చిత్ర పరిశ్రమ, అందులో పని చేసే వారంటే ఎందుకు అంత చులకన అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటివి రిపీట్ కాకుండా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. మరో దర్శకుడు హరీశ్ శంకర్ కూడా ఘాటుగా స్పందించారు. 'అక్కినేని నాగార్జున కుటుంబం పై కొండా సురేఖ మాట్లాడిన తీరు చాలా బాధాకరం. రాజకీయ ప్రయోజనాల కోసం సినిమా వారిని టా÷–గ్గ÷ట్ చేయడం శోచనీయం. రాష్టాల్లో ఎప్పుడు ఏ విపత్తు వచ్చినా మేమున్నామంటూ మొదటగా ముందుకు వచ్చే సినిమా వారిని చులకన చేస్తూ మాట్లాడటం తప్పుడు సంప్రదాయం. సురేఖ గారు ఇది మొదలెట్టింది మీరే.. దీన్ని సంస్కారవంతంగా ముగించాల్సిన బాధ్యత కూడా మీదే' అని హరీశ్ శంకర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

### మాటలను అదుపులో పెట్టుకోండి

# సినీ కుటుంబం నుంచి గట్టిగా వాయిస్

ఆవేశంలో మాట జారుతాం. ఎలాంటి సందర్భంలోనైనా మాట అదుపులో పెట్టుకోవడమే ఉత్తమ వ్యక్తుల అత్యుత్తమ లక్షణం. ఒక ఉన్నత పదవిలో ఉన్నప్పుడు, ఎంత ఒత్తిడిలో ఉన్నా కూడా స్ఫూర్తిదాయకంగా వ్యవహరించే తీరు మన పెద్దల నుంచి మనం నేర్చుకోవాలి. కనీసం ఇప్పటినుంచి అయినా సినీ కుటుంబం తరఫు నుంచి గట్టిగా మన వాయిస్ వినిపించే సమయం వచ్చిందని నా అభిప్రాయం. మనకు కూడా కుటుంబాలున్నాయి. మనం కూడా మనుషులమే. మన మనసులూ బాధపడతాయని బన్నీ వాస్ అన్నారు.

ఒక మంత్రిగా వ్యవహరిస్తోన్న వ్యక్తి బహిరంగ వేదికపై ఇతరుల వ్యక్తిగత జీవితం గురించి ఇలాంటి ఆమోదయోగ్యం కాని వ్యాఖ్యలు చేసి.. దాని నుంచి తప్పించుకుంటారని ఎలా భావిస్తున్నారో నాకు ఇప్పటికీ అర్థం కావడం లేదని శైలేశ్ కొలను అన్నారు. కొండా సురేఖ గారు వ్యక్తిగత జీవితాలను రాజకీయాల్లోకి లాగడం దురదృష్టకరం. ప్రజాప్రతినిధులు గౌరవంగా వ్యవహరించాలి. సినిమా పరిశ్రమను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తే మేము అంగీకరించం రాహుల్ విజయ్ అన్నారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆమె వ్యాఖ్యలను ఖండిస్తూ తాజాగా అగ్ర కథానాయకుడు వెంకటేశ్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. సినీ ప్రముఖులు, వారి కుటుంబాలపై చేసిన నిరాధారమైన, కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ ప్రవర్తన చాలా అగౌరవంగా, మన తెలుగు సంస్కృతి విలువలకు విరుద్ధంగా ఉంది. ఇలాంటి బాధ్యతారహితమైన చర్యలను సాధారణమైనవిగా అంగీకరించకూడదు. ఇతరుల వ్యక్తిగత గోప్యత, మరీ ముఖ్యంగా మహిళలను గౌరవించేలా పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరుతున్నా. మనందరం కలిసి సమాజంలో గౌరవం, మర్యాద పెంపొందించాలని అల్లు అర్జున్ అన్నారు. సినీ ప్రముఖులపై రాజకీయ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం. వ్యక్తిగత జీవితాలను ఇబ్బందిపెట్టేలా ఈ కామెంట్స్ అమర్యాదకరం. దయచేసి మాట్లాడేముందు ఆలోచించండి. ఇలాంటి దూషణలను మేము ఐక్యంగా వ్యతిరేకిస్తున్నాం అని కిరణ్ అబ్బవరం అన్నారు. సినీ కుటుంబానికి చెందిన వ్యక్తిగా.. ఇలాంటి ప్రవర్తనను మేము సహించం. రాజకీయ ప్రేరేపణలకు సినీ ప్రముఖులను, వారి కుటుంబాలను సాఫ్ట్ టార్గెట్‌గా వాడుకోవడం ఇకనైనా మానేయాలి. అభివృద్ధిపై దృష్టిపెట్టండి. అంతేకానీ ఇలాంటి అర్థంలేని వాటిపై కాదని వరుణ్ తేజ్ అన్నారు.

ఒక స్త్రీ గురించి మరో స్త్రీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరం. దయచేసి అసలైన ప్రజాప్రయోజనాలపై దృష్టిపెట్టండని లావణ్య త్రిపాఠి అన్నారు. మీ వ్యాఖ్యలు ఎదుటివారిని ఎలా ఇబ్బందిపడతాయో కామెంట్ చేసేముందు ఒక్కసారి ఆలోచించండి. మనం ఇతరులను నవ్వించకపోయినా ఫర్వాలేదు. కానీ ఇతరుల కన్నీళ్లకు కారణం కాకూడదని విశ్వక్‌సేన్ అన్నారు.

------

## దేవర విజయోత్సవ వేడుక

### సక్సె మీట్ పెట్టలేక పోయామన్న నాగవంశీ

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర' మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ సినిమా సక్సెస్ మీట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ విషయంపై నిర్మాత నాగవంశీ పోస్ట్ పెట్టారు. ఈ ఈవెంట్‌ను భారీగా నిర్వహించాలని అనుకున్నప్పటికీ అనుమతులు లభించలేదని తెలిపారు. సక్సెస్ మీట్‌ను నిర్వహించలేకపోతున్నందుకు అభిమానులను క్షమాపణలు కోరారు. 'దేవర'ని ఈ స్థాయిలో ఆదరించినందుకు అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంలో సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు. ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించలేకపోవడంతో విజయోత్సవ వేడుకనైనా ఘనంగా చేయాలని ఎన్టీఆర్ ఎంతో భావించారు. మేము ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ దసరా, దేవీ నవరాత్రి ఉత్సవాలు ఉన్న కారణంగా మా వేడుకకు రెండు తెలుగు రాష్ట్రాల్లో బహిరంగ వేదికలకు అనుమతులు పొందలేకపోయాం. ఈ పరిస్థితి మా నియంత్రణలో లేదు. ఈ ఈవెంట్‌ను నిర్వహించలేకపోతున్నందుకు అభిమానులను క్షమాపణలు కోరుతున్నాం. వేదిక అనుమతి కోసం మేము ఇంకా ప్రయత్నిస్తూనే ఉన్నాం. మీ ప్రేమతో ఎన్టీఆర్ మరింత ఎత్తుకు ఎదగాలని ఆశిస్తున్నానని పోస్ట్ పెట్టారు. ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే హవా కొనసాగించిన 'దేవర'.. విడుదలయ్యాక కూడా మంచి కలెక్షన్లు సొంతం చేసుకుంటోంది.

Printed & Published by "Adithya Publications", All Rights Reserved.